# వాస్తవం డెయిలీ. కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

మంగళవారం 31.03.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)


## ఆపరేషన్ కగార్‌కు.. నేడే చివరి రోజు

### నేటితో ముగియనున్న అమిత్‌షా డెడ్‌లైన్



**హైదరాబాద్ , మార్చి 30 :** దేశంలో మావోయిస్టులను, నక్సలైట్ ఉద్యమాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు నేటి (మార్చి 31)తో ముగుస్తోంది. అయితే, ఇప్పటికీ పలువురు కీలక మావోయిస్టు నేతలు అజ్ఞాతంలోనే ఉం డటంతో.. ఆపరేషన్ కగార్ అసంపూర్తిగానే మిగిలింది. వేలమంది బలగాలతో అడవులను జల్లెడ పడుతున్నా కేంద్ర కమిటీ సభ్యులు గణపతి, మిసెల్ బెస్రా, పసునూరి నరహరి తదితర నేతల ఆచూకీ లభించలేదు. వారిని పట్టుకునేందుకు వివిధ రాష్ట్రాల్లో సుమారు 10 వేల మంది బలగాలు అడవుల్లో అవిశ్రాంతంగా గాలిస్తున్నాయి.

# ప్రశ్నించే గొంతులపై సర్కార్ కత్తి?

ప్రశ్నించే గొంతులపై కేంద్ర సర్కార్ కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని రాహుల్ చేస్తున్న విమర్శలు ఒకవైపు ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలోనే ప్రశ్నించే గొంతులను అణగదొక్కే చర్యలకు పూనుకోవడం గమనార్హం.



- హేట్ స్పీచ్ బిల్లుతో ప్రజాస్వామ్యానికి ముప్పే
- కలాలు,గళాలకు సంకెళ్లు తప్పవా?
- మీడియా స్వేచ్ఛను హరించే ఎత్తుగడనా?
- మితిమీరుతున్న రేవంత్ సర్కార్ వైపరీత్యం
- ఇంట్లో ఎలుకలున్నాయని ఇంటినే తగలబెట్టే చర్య
- స్పష్టత లేని హేట్ స్పీచ్ బిల్లు..సర్వత్రా నిరసన
- ఖాకీలకు అపరిమిత అధికారాలతో అనర్థాలే

వివరాలు..14లో..




సోషల్ మీడియా వినియోగం వచ్చాక సమాజంలో విద్వేషపూరిత ప్రసంగాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు అధికం అవుతున్నాయి.స్త్రీలు, కులం, మత ప్రాతిపదికన విద్వేషాలు రెచ్చగొట్టేలా, అవమానించే రీతిలో కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఇకపై ఇలాంటి విద్వేషపూరిత ప్రసంగాలు, వ్యాఖ్యలకు చెక్ పెట్టడం కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ద్వేషపూరిత ప్రసంగాలకు అడ్డుకట్ట వేయడం కోసం హేట్ స్పీచ్ బిల్లును ప్రవేశపెట్టింది.ఇకపై విద్వేషపూరిత ప్రసంగాలు, పోస్టులు, రచనలు చేసే వారికి భారీ మొత్తంలో జరిమానా, జైలు శిక్ష విధిస్తారు. అలాగే ఈ నేరాలను నాన్-బెయిలబుల్ నేరాలుగా పరిగణించడం ఈ బిల్లు ముఖ్య లక్ష్యం. తరచుగా ఇలాగే విద్వేషపూరిత చర్యలకు పాల్పడే వారికి పదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష వరకు జరిమానా విధించేందుకు అవకాశం ఉంది.

పరిమితిని మించి చట్టాలు చేయడం ఆర్టికల్ 19(1)(ఏ) ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుంది. ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షలను ప్రతిపాదించడం ద్వారా ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించాలని ప్రభుత్వం చూస్తోస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి.'జర్నలిస్టులు, విద్యార్థులు, సామాన్యులు తమ అభిప్రాయాలను పంచుకోవా లంటేనే భయపడేలా ఈ శిక్షలు ఉన్నాయి. ఇప్పటికే దేశంలో హేట్ స్పీచ్‌పై తగినన్ని చట్టాలు ఉండగా, అదనంగా ఈ చట్టం తీసుకురావడంలో ఆంతర్యం ఏంటి? ఈ బిల్లు ద్వారా ముందస్తు నివారణ చర్యల పేరుతో.. పోలీసులకు మితిమీరిన అధికారాలు ఇవ్వడానికి అవకాశం లభిస్తోంది. అయితే ఇది పౌర హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుందని.. అధికార పార్టీ సూచన మేరకు పోలీసులు ప్రభుత్వంపై విమర్శలు చేసే వారిపై చర్యలు తీసుకుంటారని.. ఇది వాక్ స్వాతంత్ర్యాన్ని కాలరాయడమే అవుతుందని ప్రతిపక్షాలు అభిప్రాయపడుతున్నాయి.

## కేసీఆర్ వల్లనే నాకు గుర్తింపు

- పాముకన్నా ప్రమాదకారి హరీశ్‌రావు
- కేసీఆర్‌ను గృహనిర్బంధం చేశారని అనిపిస్తోంది
- రాష్ట్రంలో అందరికీ క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తాం
- మీడియాతో 'చిట్‌చాట్'లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, మార్చి 30 :** కేసీఆర్ వల్లనే తనకు గుర్తింపు వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రావణాసురుడు లేకుంటే శ్రీరామునికి పేరు వచ్చేదే కాదన్నారు. శనికి పాత్ర లేకుంటే మహాభారత యుద్ధం జరిగుండేది కాదని, శ్రీకృష్ణుడికి గుర్తింపు వచ్చుండేదీ కాదని వ్యాఖ్యానించారు. కేసీఆర్‌కు, తనకు పోలికే లేదన్నారు. వరి వేస్తే ఉరి అని కేసీఆర్ అంటే.. తాను సన్న వరి వేసిన రైతులకు బోనస్ ఇస్తున్నానని చెప్పారు. తాను హామీ ఇచ్చినవి చేసుకుంటూ వస్తున్నానని, కేసీఆర్ ఎప్పుడూ చెప్పింది చేయలేదని అన్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారంటూ బీఆర్ఎస్ నేతలు చెబుతున్నప్పటికీ హరీశ్‌రావు, కేటీఆర్‌లు కలిపి ఆయన్ను గృహనిర్బంధం చేసిఉంటారని తాను అనుమానిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.దారిన వెళుతున్నపుడు తాచుపాము, హరీశ్‌రావులు ఎదురొస్తే పాము కంటే హరీశ్‌రావే ఎక్కువ ప్రమాదకరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. శాసనమండలి కాన్ఫరెన్సు హాల్లో సోమవారం ఆయన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆహార కల్తీని ఉక్కుపాదంతో అణచి వేయనున్నట్లు ప్రకటించారు. ఆహారంలో కల్తీని అరికట్టేందుకు ఈగల్, హైడ్రాల తరహాలో ప్రత్యేక వ్యవస్థను తీసుకురానున్నట్లు చెప్పారు. దేశంలోని చట్టాలను అధ్యయనం చేసి ఈ వ్యవస్థను పగడ్బందీగా ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్రంలో పంటల మార్పిడి జరగాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అయితే, పంటల మార్పిడి పైన రైతుల్లో అవగాహన కల్పిస్తామే తప్ప కేసీఆర్ తరహాలో ఒత్తిడి చేయబోమని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం పేదలు తినగలిగే సన్నబియ్యం పథకాన్ని గతేడాది మార్చి 30న ఉగాది సందర్భంగా ప్రారంభించినట్లు గుర్తు చేశారు. రైతులు సన్న బియ్యం వడ్లు పండించడం కోసం క్వింటాలుకు రూ.500 చొప్పన బోన్‌సనూ ఇచ్చి ప్రోత్సహించామని చెప్పారు. సన్నబియ్యం వడ్లు పండించిన రైతులకు రెండు పంటలకు కలిపి ఎకరాకు సరాసరి రూ.25 వేల చొప్పున బోనస్ చెల్లిస్తున్నామని వెల్లడించారు. దీంతో రాష్ట్రంలో సన్న వడ్ల పంట 60 శాతం మేరకు పెరిగిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సన్నబియ్యం పథకం ద్వారా 3.39 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని వివరించారు.

## నక్సల్స్ విముక్త భారత్

### దేశంలో నక్సలిజం తుడిచిపెట్టుకపోయింది

- 75 ఏండ్లు నక్సల్స్‌ను పెంచి పోషించింది కాంగ్రెస్ పార్టీనే
- అడవి బిడ్డలను అభివృద్ధికి దూరం చేసింది నక్సలైట్లే
- ఆయుధాలు చేత పట్టి పోరాడితే భారీ మూల్యం చెల్లించక తప్పదు
- లోక్‌సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సుదీర్ఘ ప్రకటన



దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని, మావోయిస్టు హింసాకాండకు నిలయమైన ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ నుంచి నక్సలిజాన్ని తుడిచిపెట్టామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ ప్రభుత్వం విధించిన మార్చి 31వ తేదీ గడువు సమీపిస్తున్న వేళ సోమవారం లోక్‌సభలో అమిత్ షా 90 నిమిషాలపాటు నక్సల్ విముక్త భారత్‌పై ప్రసంగించారు.

13లో..

## వైభవ్ ఊచకోత

### భారీ విజయంతో రాజస్థాన్ బోణీ

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌ను రాజస్థాన్ రాయల్స్ ఘనంగా ఆరంభించింది. ఆల్‌రౌండ్ షోతో చెన్నై సూపర్ కింగ్స్‌ను వణికించిన రాజస్థాన్ 8 వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. 128 పరుగుల స్వల్ప ఛేదనలో వైభవ్ సూర్యవంశీ(52), యశస్వీ జైస్వాల్(38 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగారు. వైభవ్ అయితే.. ఫోర్లు, సిక్సర్లతో చెన్నై బౌలర్లను హడలెత్తించాడు. 15 బంతుల్లోనే రికార్డు హాఫ్ సెంచరీతో ఈ చిచ్చరపిడుగు లక్ష్యాన్ని కరిగించగా.. యశస్వీ క్లాస్ ఇన్నింగ్స్‌తో అలరించాడు. బ్యాటింగ్, బౌలింగ్.. రెండు విభాగాల్లో దారుణంగా విఫలమైన సీఎస్కే ఘోర పరాభవం మూటగట్టుకుంది. పంతొమ్మిదో సీజన్‌లో వరసగా రెండు భారీ స్కోర్ల మ్యాచ్‌ల తర్వాత లో స్కోరింగ్ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ పంజా విసిరింది. ఐదుసార్లు ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌కు ముచ్చెమటలు పట్టిస్తూ భారీ విజయంతో బోణీ కొట్టింది. తొలుత సీఎస్కేను 127కే ఆలౌట్ చేసిన రాజస్థాన్.. వైభవ్ సూర్యవంశీ(52 : 17 బంతుల్లో 4 ఫోర్లు, 5 సిక్సర్లు) మెరుపులతో స్వల్ప లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది.



# డబుల్ బెడ్ రూమ్ గృహాన్ని తిరిగి అప్పగించిన దంపతులు

**ప్రశంసించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన మహిళ**

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**



పెద్దపల్లి జిల్లాకు చెందిన వరహగిరి శైలజ,భర్త వెంకటరావు దంపతులు సోమవారం కలెక్టరేట్ లో ప్రభుత్వంచే మంజూరైన డబుల్ బెడ్ రూమ్ గృహాన్ని స్వచ్ఛందంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు తిరిగి అప్పగించారు.తమ పిల్లలు సాఫ్ట్వేర్ ఉద్యోగం లో స్థిరపడిన నేపథ్యంలో తమకు ఈ గృహం అవసరం లేదని భావించి,వేరే నిరుపేద కుటుంబానికి కేటాయించాలని సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గృహాన్ని తిరిగి అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,అవసరం లేకపోయినా ప్రభుత్వ ఆస్తిని తిరిగి ఇచ్చిన శైలజ దంపతులు నిజాయితీకి నిదర్శనమని పేర్కొన్నారు.ఇలాంటి వ్యక్తి సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఆయన అభినందించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజంగా అవసరమైన వారికి అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## చామన్‌పెల్లి సర్పంచ్ విశాల హృదయం

**వాస్తవం : లక్ష్మణ చందా**

లక్ష్మణచంద మండలంలోని మునిపెల్లి గ్రామానికి చెందిన రాంపెల్లి వరలక్ష్మి కుటుంబానికి చామన్ పెల్లి సర్పంచ్ అయిట్ల లక్ష్మి -సుదర్శన్ సోమవారం రూ10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.వరలక్ష్మి గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసున్న ఆమె బాధిత కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.వారి బీద పరిస్థితిని చూసి చలించి నగదు రూపంలో మృతురాలి భర్త రాంపెల్లి రాజేందర్‌కు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిపెల్లి మాజీ ఉప సర్పంచ్ రాంపెల్లి రమేశ్,కాంగ్రెస్ నాయకులు చింతకింది శేఖర్ రెడ్డి,బిజేపి మహిళామోర్చ నాయకురాలు జుంజురు స్వప్న,సురేష్ తదితరులు పాల్గొన్నారు



## కాటారం పీహెచ్‌సీలో హెచ్‌పీవీ టీకా ప్రారంభం

**వాస్తవం:కాటారం**

కాటారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10.30 గంటలకు స్థానిక సర్పంచ్ పంతకాని సడవలి ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ ఎం. మౌనిక ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ-15 సంవత్సరాల లోపు బాలికలందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా ఈ టీకా వేయించాలన్నారు. బాలికల ఆరోగ్య రక్షణలో ఈ టీకా కీలకమని తెలిపారు.7-03-2011 నుండి 8-03-2012 మధ్య జన్మించిన బాలికలు ఈ టీకా పొందేందుకు అర్హులని వైద్యాధికారులు పేర్కొన్నారు. టీకా పూర్తిగా సురక్షితమని, ఎలాంటి దుష్ప్రభావాలు లేవని డాక్టర్ మౌనిక తెలిపారు.ఈ టీకా ప్రతి రోజు (పండుగలు, సెలవులు మినహా) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కె. బానయ్య, వార్డు సభ్యుడు కొండ రాము, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమి అడ్వాన్స్ డబ్బులు ఇప్పించాలని కలెక్టర్‌కి ఫిర్యాదు

**వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి**



జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఓద్నాల తిరుపతి తండ్రి కోటయ్య అతను కొమ్ము మల్లేశం తండ్రి కొమురయ్య దగ్గర ఇంటి నిర్మాణం కోసం 2021లో రెండు గుంటల భూమి కొనుగోలు చేయడం జరిగింది.అట్టి భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా,వారి దగ్గర లక్ష రూపాయలు అడ్వాన్స్ తీసుకొని,అదే భూమిని ఓద్నాల తిరుపతికి తెలియకుండా అధిక ధరకు వేరే వాళ్లకు అమ్మడం జరిగింది.ఐదు సంవత్సరాల నుండి పంచాయతీ జరుగుతుండగా మాజీ ఎంపీటీసీ భర్త కొమ్ము ప్రసాద్ యాదవ్,ప్రస్తుత సర్పంచ్ భర్త మచ్చ యాదగిరి పంచాయతీ నిర్వహించి,ఆ డబ్బులు మేము ఇస్తామని ఐదు సంవత్సరాలు కాలయాపన చేసి,సర్పంచ్ ఎలక్షన్లు అయిపోగానే డబ్బులు ఇస్తామని మచ్చ యాదగిరి, కొమ్మ ప్రసాద్ యాదవ్ చెప్పడం జరిగింది.డబ్బులు ఇస్తామని చెప్పిన వీళ్ళు ఇప్పుడు ఆ డబ్బులు మేము ఇవ్వము,ఏం చేసుకుంటారో చేసుకో అని బెదిరింపులకు గురి చేస్తున్నారని, మా అడ్వాన్స్ డబ్బులు ఇప్పించగలరని, బెదిరింపులకు గురి చేస్తున్నా వారిపై చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని,తిరుపతి భార్య లత కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి) :**



రాజన్న సిరిసిల్ల సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని సంబంధిత అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్ర వాల్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో 205 దర ఖాస్తులను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్ డి ఓలు వెంకటేశ్వర్లు, రాధా బాయి, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు పాల్గొన్నారు.

# రోడ్లపై రెచ్చిపోతున్న ఇసుక ట్రాక్టర్లు

## భద్రత ఎక్కడ?

**వాస్తవం : కాటారం**



కాటారం మండలంలో టార్పాలిన్ కవర్ లేకుండా అధిక ఇసుక లోడుతో ట్రాక్టర్లు రహదారులపై సంచరిస్తుండటం కేవలం వాహనదారులకు ఇబ్బందిగా మారడమే కాకుండా చట్ట విరుద్ధ చర్యగా మారుతోంది. ట్రాక్టర్ల నుంచి ఎగిసి పడుతున్న ఇసుక, దుమ్ము వెనుక వస్తున్న వాహనదారుల కళ్లలో పడుతూ ప్రమాదాలకు కారణమవుతోంది. మోటార్ వాహన చట్టం ప్రకారం అధిక లోడుతో, రక్షణ కవర్ లేకుండా రవాణా చేయడం నిబంధనలకు విరుద్ధం. అయినప్పటికీ కొంతమంది డ్రైవర్లు నియమాలను పట్టించుకోకుండా ఇసుక రవాణా కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇసుక కళ్లలో పడటంతో తాత్కాలికంగా చూపు మందగించి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని ప్రయాణికులు ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యం లో సంబంధిత శాఖాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘి స్తున్న ట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకో వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రహదారి భద్రతను కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.

# విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు చర్యలు

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**జిల్లాలోని కేజీబీవీలు, టీజీఎంఎస్ రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు 20 ఫ్రీజర్ లు పంపిణీ**



వాస్తవ: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో జిల్లాలోని జిల్లాలోని 13 కేజీబీవీలు, ఏడు టీజీ ఎంఎస్ హాస్టళ్లకు కలిపి 20 ఫ్రీజర్ లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక చొరవతో సమకూర్చారు. ఈ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ఆయా విద్యాలయాల బాధ్యులకు కలెక్టర్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.....విద్యార్థుల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తుందని వివరించారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలోని విద్యాలయాల విద్యార్థులకు వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో వైద్య పరీక్షలు, సేవలు అందిస్తుం దని తెలిపారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు గత చలికాలంలో విద్యార్థులకు వేడి నీళ్లు అందించేందుకు ఇప్పటికే గీజర్ లు అందించామని గుర్తు చేశారు. విద్యార్థులకు పరిశుభ్రమైన ఆహార పదార్థాలను అందించేందుకు ఫ్రీజర్ లు ఈరోజు ఆయా రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్ల బాధ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ ఫ్రీజర్లు ద్వారా విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు , కూరగాయలు పాడైపోకుండా నిల్వ చేసుకోవచ్చునీ, పాలు, ఆకు కూరలు, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు స్వచ్ఛంగా అందించే అవకాశం ఉందని తెలిపారు.రెసిడెన్షియల్ విద్యాలయాల్లో శుభ్రమైన ఆహారం పదార్థాలు అందించడం, వ్యర్థాల నిర్వహణ, వసతి గృహాలలో మెరుగైన జీవన వాతావరణం కల్పించడానికి ఇన్సినరేటర్, వంటపాత్రలు కూడా గతంలో అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యా ధికారి డాక్టర్ బి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీవో పద్మజ, స్పెషల్ ఆఫీసర్ లు, కేర్ టేకర్స్ పాల్గొన్నారు.

# సమస్యలను పరిష్కరించండి

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్యను కలిసిన మాచనపల్లి అంబేద్కర్ కాలనీవాసులు**



**వాస్తవం : మాడుగులపల్లి :** మండల పరిధిలోని మాచనపల్లి గ్రామానికి చెందిన అంబేద్కర్ కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్యను నల్లగొండలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి అదేవిధంగా ధర్మాపురం మాజీ సర్పంచ్ చింతరెడ్డి సైదిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులను శాలువాతో ఘనంగా సన్మానించారు అనంతరం మాచనపల్లి అంబేద్కర్ కాలనీ వాసులు పలు సమస్యలపై రైతులకు ఉపయోగపడే కాలువ వెంబడి సిసి, మరియు గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరడంతో వెంటనే స్పందించిన రాష్ట్ర టీపీసీసీ ఉపాధ్యక్షులు కొండేటి మల్లయ్య స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మరియు నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డిల దృష్టికి తీసుకువెళ్లి గత కొద్ది రోజుల గడువులోనే మీ యొక్క ప్రాంత సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వటం జరిగిందని వెంటనే అంబేద్కర్ కాలనీవాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు ఆయనను కలిసిన వారిలో కొండేటి నర్సయ్య, సైదయ్య, దర్శనం నాగయ్య, యాదయ్య, సతీష్, సైదులు,దర్శనం శ్రీను,,ఇసాక్, నరేష్, శ్రీనయ్య, మహేందర్, పల్లయ్య, సింగపంగా సైదులు, మహేష్,చంటి తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు విధి కాదు..మన నిర్లక్ష్య ఫలితమే

**ఒకరి నిర్లక్ష్యం కుటుంబాన్ని రోడ్డున పడేస్తుంది**

**ఎస్పీ డివి శ్రీనివాస్ రావు**



వాస్తవం : మనోహరాబాద్:

రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల్ రంగాయిపల్లి గ్రామంలోని ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమలో అలైవ్..అరైవ్ అనే కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావు,ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా మాత్రమే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. నిర్లక్ష్యపు డ్రైవింగ్,అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు ఎక్కువగా గురవుతున్నారని,హెల్మెట్ ధరించ కపోవడం వల్ల మరణాలు అధికంగా నమోదవుతున్నాయని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని స్పష్టం చేశారు.ఇంటి పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడుతుందని,ఒక్కరి నిర్లక్ష్యం వల్ల కుటుంబం ఆర్థికంగా,మానసికంగా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు.ప్రమాదం ముందస్తుగా చెప్పి రాదు అనే విషయాన్ని గుర్తుంచుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తూప్రాన్ డియస్పి నరేందర్ గౌడ్, సిఐలు సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, రంగకృష్ణ,ఎసైలు సుభాష్ గౌడ్,గంగరాజు రాజు,ఎంఎస్ అగర్వాల్ అధికారులు,కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు..

# ఆర్థిక సహాయం అందజేత



**వాస్తవం : మాడుగులపల్లి:** మాడ్గులపల్లి మండల కేంద్రంలోని మర్రిగూడెం కి చెందిన ఆవుల మల్లయ్య భార్య ఆవుల రామలింగమ్మ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం పురుషోత్తం రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల పల్లి సర్పంచ్ ఆర్రూరి నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లెంల నర్సింహ,పల్లి రెడ్డి వెంకట్ రెడ్డి, కోటిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే

**జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 36 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190


మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110

# గోపినగర్‌లో జిల్లా స్థాయి కుస్తీ పోటీలు

**రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలకు 18 మంది ఎంపిక**

**వాస్తవం : శేర్లింగంపల్లి**



రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ నేతృత్వంలో జిల్లా స్థాయి అండర్ 20 పురుషులు, మహిళల కుస్తీ పోటీలు ఘనంగా జరిగాయి. తుల్జాభవాని వ్యాయామశాల ఆధ్వర్యంలో గోపినగర్ ప్రధాన కూడలిలో సోమవారం జరిగిన ఈ పోటీలలో జిల్లాలోని వివిధ వ్యాయామశాలల నుంచి దాదాపు 100 మంది క్రీడాకారులు పాల్గొని తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఫ్రీ స్టైల్ వివిధ కేజీల విభాగంలో అభినయ్, శ్రీధర్, భరత్ బాబు, నాగేందర్, ఉమేష్, పియూష్ సింగ్, అభిషేక్, జయ కిషన్ యాదవ్, సోమనాథ్ రెడ్డి, మహిళలు అపూర్వ, లక్ష్మి, శ్రీనిధి, రోమన్ గ్రీక్ స్టైల్ విభాగంలో వివిధ కేజీల పోటీల్లో శివకుమార్, ప్రణవ్ కుమార్, సాంబా ధనుంజయ్, సందీప్ చరణ్, సంపత్ కుమార్, దీప్ సింగ్, రవి కిరణ్, అభిరామ్ రెడ్డిలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. మీరందరూ ఏప్రిల్ 2వ తేదీ కామారెడ్డి లో జరగనున్న స్థాయి రెజ్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. విజేతలకు ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి ప్రధాన కార్యదర్శి శేరిలింగంపల్లి ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్, బిఆర్ఎస్ శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, మాజి కౌన్సిలర్ దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, మూల వెంకటేష్ గౌడ్, దుర్గం వీరేశం గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, కాటా నరసింహా గౌడ్, కొమరగొని వెంకటేష్ గౌడ్, బెజగం కేశవులు, లీలానంద్ గౌడ్, గోపాల్ యాదవ్, కలివేముల వీరేశం గౌడ్, పుట్ట శ్రీకాంత్ గౌడ్, గపూర్, నర్సింహా తదితరులు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ.. కుస్తీ అంటే భారతీయ ప్రాచీన మల్ల యుద్ధమని, ఒలంపిక్స్‌లోను ప్రాధాన్యతను సంతరించుకున్న అన్నారు. అలాంటి కుస్తీ వైపు యువత అడుగులు వేయడం అభినందనీయమని అన్నారు. లింగంపల్లిలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించిన తుల్జా భవాని వ్యాయామశాల నిర్వాహకులు లచ్చమొల్ల పాండు గౌడ్, వారి కుమారులు అరవింద్ గౌడ్, మోహన్ గౌడ్, రోషన్ గౌడ్‌లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కే.యాదయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.పాండు, ఉపాధ్యక్షులు హీరలాల్, కార్యదర్శి భగవాన్ సింగ్, కుస్తీ ప్రముఖులు రాజు, శ్రీధర్, రాజ్ కుమార్, సుధాకర్, రమ్య, శ్రీనివాస్, విశ్వంభర్ సింగ్, నవీన్, ప్రకాష్ సింగ్ బస్తీవాసులు సంఖ్యలో పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్‌తో సిపిఎం నేత మృతి

**వాస్తవం: వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ రైతు కార్యదర్శి జంగం అంజయ్య సోమవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. వెంకట్రాయుని చెరువు సమీపంలో పంట పొలం వద్ద ఘటన జరిగింది. విద్యుత్ షాక్‌తో అంజయ్య మృతితో కుటుంబీకులు దిగ్రాంతికి గురయ్యారు. గ్రామంలో విషాదం నెలకొంది. అందిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు వీర్నపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# విద్యార్థులకు మెనూ కచ్చితంగా పాటించాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

విద్యార్థులకు మెనూ కచ్చితంగా పాటిస్తూ నాణ్యమైన భోజనం ఇవ్వాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండలం దుమాల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో విద్యాలయంలో జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్, స్టోర్ రూమ్‌లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు, విద్యార్థుల కోసం సిద్ధం చేసిన ఆహార పదార్థాలు, తరగతి, వసతి గదులను పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. పరీక్షలకు విద్యార్థులు సిద్ధమవు తుండగా, కలెక్టర్ వారితో మాట్లాడి.. పలు సూచనలు చేశారు. విద్యార్థులందరు చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పాఠశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

# మహనీయుల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం

**- జయంతోత్సవాల కమిటీ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్ పిలుపు**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**



సమాజానికి మార్గదర్శకులైన మహనీయుల జయంతోత్సవాలను ఘనంగా నిర్వహించి వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి అని జయంతోత్సవాల కమిటీ చైర్మన్ తుమ్మ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 5న ఉదయం 9 గంటలకు గజ్వేల్‌లోని కోటమైసమ్మ గుడి వద్ద నుంచి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న ఉదయం 10 గంటలకు కోటమైసమ్మ గుడి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు 'జ్ఞాన ర్యాలీ' నిర్వహించనున్నట్లు వివరించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల సేవలను స్మరించు కుంటూ, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వైస్ చైర్మన్ మైస రాములు కోరారు. ఈ కార్యక్రమంలో జయంతోత్సవాల కమిటీ నిర్వాహకులు పొన్నాల కుమార్, చిప్పల యాదగిరి, దాసరి ఎగొండ స్వామి పాల్గొన్నారు.

# ధర్మ టీచర్స్ యూనిటీ క్యాలెండర్ ఆవిష్కరణ

**వాస్తవం: సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి కార్యాలయంలో జిల్లా విద్యాధికారి డాక్టర్ బి జగన్ మోహన్ రెడ్డి సోమవారం ధర్మ టీచర్స్ యూనిటీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి డాక్టర్ బి జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ... సావిత్రి బాయి పూలేని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు విద్యాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ధర్మ టీచర్ యూనిటీ జిల్లా కన్వీనర్ సంపతి రమేష్ మాట్లాడుతూ.... విద్యను ప్రజాస్వామ్యీకరించాలనే నినాదంతో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రెండు సంవత్సరాల క్రితం ధర్మ టీచర్స్ యూనిటీ ఆవిర్భవించిందని, దీనిని ఉపాధ్యాయ లోకం ఆదరించాలని కోరారు. జిల్లా కో- కన్వీనర్ గొట్టిముక్కుల శేఖర్ మాట్లాడుతూ.... ఈ సంఘం విద్యాభివృద్ధికి కృషి చేయడమే కాకుండా పాఠశాలల్లోని సమస్యలను, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్స్ యూనిటీ గౌరవ సలహాదారు మారంపల్లి రాజయ్య, కో- కన్వీనర్ మల్యాల రామస్వామి, అశోక్ పాల్గొన్నారు.




## ఉద్యోగ విరమణ పొందిన
# అంతర్గాం ఎంపీడీవో కార్యాలయ సూపరిండెంట్‌కు సన్మానం

**వాస్తవం : రామగుండం రూరల్**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని అంతర్గాం ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ మామిడాల గోదావరి- కరుణాకర్ దంపతులకి కి 38 సంవత్సరాల సేవ తర్వాత ఈ నెల 31న పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మానం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీడీవో జీ.తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కే.నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య, జిల్లా ఎంపీడీఓలా అధ్యక్షులు దివ్యదర్శన్ రావు, జిల్లా యంపీఓలా అధ్యక్షులు అనిల్ రెడ్డి, జిల్లా స్థాయి, మండల అధికారులు, అంతర్గాం మండల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘ ప్రతినిధులు పాల్గొని, కండువాలు, శాలువాలు, జ్ఞాపికలు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవలను కొనియాడుతూ, వారి విశ్రాంత జీవితం



ఆరోగ్యకరంగా సాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ కుడిక్యాల హరీష్‌లు వారి సంఘ కార్యకలాపాలలో కరుణాకర్ సేవలను కొనియాడి మార్కండేయ దైవం ఫోటోను జ్ఞాపికగా బహూకరిస్తూ, మిఠాయి తినిపించి,చేనేత కండువాకప్పి గోదావరి- కరుణాకర్ దంపతులను ఘనంగా సన్మానించి, ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల ప్రజా పరిషత్ అధికారి బైరీ వేణుమాధవ్, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి, కొక్కెర రమేష్ యాదవ్, మెరుగు పోచం, గుంట బాపు, ఆంగోత్ రవికుమార్ నాయక్, వాస్తవం రిపోర్టర్ కుమార్ కందుగుల, తమ్మనవేని ప్రశాంతు యాదవ్, అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో
# బీసీలకు తీరని అన్యాయం

**బీఆర్ఎస్ బీసీ సంఘం నాయకులు దొడ్డి తాతారావు**

**చర్ల :వాస్తవం**



కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్లో బిసిలకు తీవ్ర నష్టం జరిగిందని బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు నాయి బ్రహ్మన నాయకుడు గోరింట్ల వెంకటేశ్వరావు మైనార్టీ నాయకులు ఎస్ డి అజీజ్, ఎస్ కే సాదిక్, రజక సంఘం నాయకుడు సంతపూరి సతీష్, యాదవ సంఘం నాయకుడు గొలుసుల నరసింహారావు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెసు ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో బీసిలకు బడ్జెట్‌లో 21 వేల 600 కోట్లు కేటాయించింది కాని బీసిలకు ఖర్చు పెట్టింది 5 వేల కోట్ల రూపాయలు మాత్రమేనన్నారు. ప్రభుత్వం గారడీ చేస్తుంది రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీల అమాయకత్వాని ఆసరాగా తీసుకుని మోసం చేస్తున్నారని మండిపడ్డారు.




## నగర సుందరీకరణే
# తమ లక్ష్యం

**రామగుండం మేయర్ మహంకాళి స్వామి**



**వాస్తవం, గోదావరిఖని, మార్చ్ 30:**

నగర సుందరీకరణే లక్ష్యంగా మురుగు నీటి కాలువలను శుభ్రం చేయించే పనిలో రామగుండం నగర నగర మేయర్ మహంకాళి స్వామి నిమగ్న మయ్యారు.శనివారం నీటి సరఫరా పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పైప్ లైన్ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ పూర్తి చేయించిన మేయర్ అదే తరహాలో మురుగు నీటి కాలువలో పూడిక తొలగింపు పనులను కూడా పర్యవేక్షిస్తున్నారు. సోమవారం తెల్లవారు ఝామునే కార్యరంగంలోకి దిగారు . నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ప్రధాన రహదారి వెంబడి పారుతున్న పెద్ద మురుగు నీటి కాలువలో జె సి బి యంత్రం సహాయంతో పూడిక తొలగించే పనులకు శ్రీకారం చుట్టారు. క్షేత్ర స్థాయిలో దగ్గరుండి సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ కాలువ శుభ్రం చేయించారు. తొలగించిన పూడికను కూడా ఎప్పటికప్పుడు ట్రాక్టర్ ద్వారా తరలించే ఏర్పాట్లు చేయించారు. ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన పూడికను తొలగించడంలో కాలువ సాఫీగా ప్రవహిస్తున్నది.






# ప్రజాస్వామ్య గొంతును నొక్కేందుకే హేట్ స్పీచ్ బిల్లు

- ఈ బిల్లు పౌర స్వేచ్ఛను హరించే ఒక 'క్రూరమైన ఆయుధం'
- విమర్శకుల నోళ్లు మూయించేందుకే ఇటువంటి నిరంకుశ చట్టాలు
- ఈ బిల్లు చట్టరూపం దాల్చితే భావప్రకటన స్వేచ్ఛ, ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు
- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తల లక్ష్యంగా బిల్లు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, మార్చి 30:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్స్ (ప్రివెన్షన్) బిల్లు' పై భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లును పౌర స్వేచ్ఛను హరించే ఒక 'క్రూరమైన ఆయుధం'గా కేటీఆర్ అభివర్ణించారు. సోమవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వం తన విమర్శకుల నోళ్లు మూయించేందుకే ఇటువంటి నిరంకుశ చట్టాలను తీసుకువస్తోందని కేటీఆర్ మండిపడ్డారు.ఈ బిల్లు చట్టరూపం దాల్చితే రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛకు, ప్రజాస్వామ్య మూలాలకే ముప్పు వాటిల్లుతుందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. సామాజిక సామరస్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యతే అయినప్పటికీ, ఈ బిల్లులోని నిబంధనలు అత్యంత అస్పష్టంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. 'అమలు యంత్రాంగం ఆధారాల కంటే అధికారుల వ్యక్తిగత అభిప్రాయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేలా ఈ బిల్లు రూపకల్పన జరిగింది. ఇది కచ్చితంగా దుర్వినియోగానికి దారితీస్తుంది'అని కేటీఆర్ పేర్కొన్నారు.

బిల్లులో ఉపయోగించిన 'వ్యతిరేక భావాలు ప్రేరేపించడం','సామాజిక సమగ్రతను దెబ్బతీయడం' వంటి పదాలకు స్పష్టమైన న్యాయ పరిమితులు లేవని కేటీఆర్ అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ పదజాలాన్ని పొందుపరిచారని ఆరోపించారు. ప్రభుత్వ నిర్ణయాలను విమర్శిస్తే వాటిని 'ఫేక్ న్యూస్'గా ముద్రవేసి జైలుకు పంపే ప్రమాదం పొంచి ఉందన్నారు. 'శ్రేయా సింఘల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తుచేశారు. కేవలం ప్రత్యక్ష హింసకు ప్రేరేపించే మాటలపైనే నియంత్రణ ఉండాలని, విమర్శ లేదా వ్యంగ్యం శిక్షార్హం కాదని కోర్టు స్పష్టం చేసిందని ఆయన తెలిపారు. ఈ పరిమితిని మించి చట్టాలు చేయడం ఆర్టికల్ 19(1)(a) ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని స్పష్టం చేశారు. ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షలను ప్రతిపాదించడం ద్వారా ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించాలని ప్రభుత్వం చూస్తోందని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జర్నలిస్టులు, విద్యార్థులు, సామాన్యులు తమ అభిప్రాయాలను పంచుకోవాలంటేనే భయపడేలా ఈ శిక్షలు ఉన్నాయి. ఇప్పటికే దేశంలో హేట్ స్పీచ్‌పై తగినన్ని చట్టాలు ఉండగా, అదనంగా ఈ చట్టం తీసుకురావడంలో ఆంతర్యం ఏమి టి..?'అని కేటీఆర్ ప్రశ్నించారు. వెంటనే ఈ బిల్లును పున: పరిశీలించాలని, ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తూ అణచివేత ధోరణిని వీడాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

వాస్తవం



## శ్రీరామలింగేశ్వర ఆలయానికి రూ.50 వేల ఏ సి బహుకరించిన మార్కెట్ చైర్మన్



వాస్తవం : మోత్కూర్

మోత్కూర్, మార్చి 30 ... మోత్కూర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ గర్భగుడిలో వేసవి కాలంలో ప్రత్యేక పూజలు,అభిషేకాల సమయంలో భక్తులకు ఇబ్బందుల దృష్ట్యా ఆలయ చైర్మన్ గుండగోని రామచంద్రు కోరిక మేరకు మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నూనేముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ లు తక్షణమే స్పందించి రూ.50 వేల విలువైన ఏ సి (ఎయిర్ కండీషనర్) ను సోమవారం ఆలయ ప్రాంగణంలో చైర్మన్ రామచంద్రు గౌడ్ కి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ విమల వెంకటేశ్వర్లు దంపతులను శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బుర్ర యాదయ్య ,క్రిష్ణ,ఉయ్యాల అంజయ్య,అవిశెట్టి అవిలిమల్లు, బయ్యని రాజు,బొల్లెపల్లి సీతయ్య,పట్టూరి అంజయ్య,ఉప్పలయ్య,బందెల రవి ,తొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ వితరణ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన ఆర్ సాయి, ఉపాధ్యాయుల సహకారంతో రూ. 25 వేలుతో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను సోమవారం గ్రామపంచాయతీ సర్పంచ్ బొడిగె లావణ్య-అనిల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఒరుగంటి వినయ కుమార్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేగొండ సత్యనారాయణ, గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాయం పాలైన మహిళలకు పరామర్శ



వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడ మండలం అచ్చన్న పల్లి గ్రామంలో దొంతి సంత్రమ్మ అనే మహిళ గాయం పాలు కాగా, రెడ్డి సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల ఉపాధ్యక్షులు నరెడ్ల రాఘవరెడ్డి సోమవారం పరామర్శించారు.మహిళ కాలు విరిగి బాధపడుతుండగా వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, రాంరెడ్డి, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రోమోర్ నూతన కేంద్రం ప్రారంభం

### మండల రైతులకు మేలు
### వ్యవసాయ అభివృద్ధిలో సహాయం



వాస్తవం : వీర్నపల్లి

మండల కేంద్రంలో గ్రోమోర్ నూతన గ్రోమోర్ సెంటర్ మండల కేంద్రంలో రైతుల తో కలిసి ప్రజా ప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రైతులు గ్రోమోర్ సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని రైతులకి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రోమర్ సంస్థ అర్ ఎస్ ఎం లు రైతులకు డ్రోన్ సేవలు, భూసార పరీక్షలు , ఆధునిక వ్యవసాయ సేవల గురించి వివరించారు. ఆధునిక సాంకేతికతను వ్యవసాయంలో ఉపయోగించడం వల్ల రైతులకు మంచి లాభాలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ ఎస్ ఎం లు దేవయ్య, అశోక్, అనిల్, వైకుంఠం, ప్రమోద్, వీర్నపల్లి గ్రోమోర్ సెంటర్ నిర్వాహకులు మహిపాల్, దినకర్, సాయి మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టించుకోండి..ఏ బ్లాక్ స్థానికుల విన్నపం



వాస్తవం : జూబ్లీహిల్స్

పనులు త్వరితగతిన చేయాలనే ఉద్దేశంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారుల ఆదేశాలతో కాంట్రాక్టర్లు సంబంధిత సమస్య( డ్రైనేజీ లైన్ కలపడం, వాటర్ లైన్ కలపడం, తదితర)ను పూర్తి చేశారు. తవ్విన రోడ్డు ని పూడ్చి పెట్టడం మర్చిపోయారు విషయానికొస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ శ్రీకృష్ణ నగర్ ఏ బ్లాక్ లో ప్రముఖ విద్యా సంస్థ సాయిరాం స్కూల్ కి వెళ్లే మూల మీద ( శ్రీ కృష్ణ నగర్ పోచమ్మ తల్లి ఎదురు సందు ) లో కొన్ని రోజుల కిందట పనులను పూర్తి చేసి తవ్విన గుంతలను పూడ్చి పెట్టడం కాంట్రాక్టర్లు మర్చిపోయారు. ఈ గుంతల వలన స్కూలుకు వెళ్లే విద్యార్థులు ఈ గుంతల్లో పడి చిన్నచిన్న దెబ్బలు తగ్గించుకొని ఇబ్బందులు పాలైన సందర్భాలు జరిగాయి. భారీ వాహనాలు ఈ రోడ్డు మీద వెళ్లడం వలన ఈ గుంత మరీ పెద్దదైపోయి సమస్యగా మారింది. ఈ విషయం గురించి కృష్ణ నగర్ ఏ బ్లాక్ స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను వాస్తవం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రిపోర్టర్ ద్వారా కోరుతున్నారు. వ్యాపారస్తులు మాట్లాడుతూ ఈ గుంట ఉండడం వల్ల మా మా షాప్ కి వచ్చే వాళ్ళ సంఖ్య తగ్గిపోయిందని, మా షాప్ కి వచ్చేటోళ్లు ఈ గుంతలో పడిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. ఏదిఏమైనా సంబంధిత అధికారులు కలగజేసుకొని కాంట్రాక్టర్ ద్వారా ఈ సమస్యను పరిష్కరించాలని కృష్ణనగర్ ఏ బ్లాక్ వాసులు కోరుతున్నారు.

# మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు...

### రోడ్డు భద్రతపై అవగాహన పెంపు అవసరం
### ప్రమాదరహిత రామగుండం లక్ష్యంగా సమిష్టి కృషి చేయాలి
### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




వాస్తవం : జైపూర్

రోడ్డు ప్రమాదాల నియంత్రణ, వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేలా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ ప్రాధాన్యతగా ఉందని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్--ఫేజ్ 3” కార్యక్రమంలో భాగంగా జైపూర్ సబ్‌డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో దుబ్బపల్లి ఫంక్షన్ హాల్‌లో సోమవారం రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీపీ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న యువకులు, కార్మికులు, విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే జరుగుతున్నాయని తెలిపారు.సీపీ మాట్లాడుతూ, “అరైవ్ అలైవ్” కార్యక్రమం ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించడం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. ప్రజా ప్రగతి కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ అవగాహన సదస్సులు, కంటి వైద్య శిబిరాలు, ఆరోగ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు.రాత్రి వేళల్లో వాహనాలు నడిపేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్డు దాటుతున్న పాదచారులను గమనిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తేనే పెద్ద ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు.కార్యక్రమంలో పాల్గొన్న యువత, విద్యార్థులు రోడ్డు భద్రతపై నేర్చుకున్న విషయాలను తమ గ్రామాలు, కాలనీలు, కుటుంబ సభ్యులకు తెలియజేస్తూ అవగాహన దూతలుగా మారాలని పిలుపునిచ్చారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ చైతన్యవంతులై ముందుకు వస్తే రామగుండం కమిషనరేట్‌ను ప్రమాదరహిత ప్రాంతంగా మార్చడం సాధ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ నవీన్, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్, చెన్నూర్ రూరల్ సీఐ కృష్ణ, ఎస్ఐ రాజశేఖర్‌తో పాటు పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షకారులకు అన్నప్రసాదం



వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం లోని జోడో ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం హనుమాన్ దీక్షకారులకు అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్షకారులు 2 వేల మంది భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ దీక్ష స్వాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో ముందస్తు అరెస్టులు



వాస్తవం : జైపూర్

జైపూర్: తెలంగాణ ఉద్యమకారుల అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో జైపూర్ మండలంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఉద్యమకారులు బల్మూరి అరవిందరావు, దూట రాజశేఖర్, మద్దుల నరసింహారెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు. శాంతిభద్రతల దృష్ట్యా ఈ చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ముందస్తు అరెస్టులపై ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కెనాల్‌లో మునిగి ఇద్దరు చిన్నారుల మృతి



**బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పరామర్శ**

**మల్లన్న సాగర్ కెనాల్‌లో విషాద ఘటన**

**తల్లిదండ్రులకు జాగ్రత్తలు పాటించాలని సూచన**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

పిల్లలను కెనాళ్లు, చెరువుల వద్దకు వెళ్లనీయకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి అని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి సూచించారు. గజ్వేల్ మండలంలోని కొడకండ్ల గ్రామానికి చెందిన కుక్కల యాదగిరి కుమారుడు మనీష్ (12), నవీన్ కుమార్ కుమార్తె రుషిక (13) నిన్న సాయంత్రం మల్లన్న సాగర్ కెనాల్‌లో ప్రమాదవశాత్తు పడి నీటిలో మునిగి అక్కడికక్కడే మృతి చెందారు. మనీష్ 7వ తరగతి, రుషిక 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు. ఈ దుర్ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. విషయం తెలుసుకున్న వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆర్థిక సహాయం అందజేసి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ధైర్యంగా ఉండాలని మనోధైర్యం కల్పించారు. ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని పేర్కొన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు మరింత అప్రమత్తంగా ఉండాలని, కెనాళ్లు, చెరువుల వద్దకు పిల్లలను వెళ్లనీయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఎమ్మార్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ మూడు రోజులుగా విధులకు డుమ్మా

**కార్యాలయానికి వచ్చే వారికి ఇబ్బందులు**

**వీరి దృష్టి అంతా అక్రమ ఇసుక రవాణా పైనే**

**ప్రజావాణికి సైతం డుమ్మా**



వాస్తవం : కామారెడ్డి ప్రతినిధి

బీర్కూర్ తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న తాసిల్దార్, ఆర్ ఐ లు ఇద్దరు దొందు దొందుగా మారడంతో కార్యాలయానికి వచ్చే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇష్టా రీతిన విధులు నిర్వహించడంతో కనీసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి సైతం సంబంధిత అధికారి హాజరు కాకపోవడం గమనార్హం. దీనికి తోడు ఆర్ఐ సైతం గత మూడు రోజులుగా కార్యాలయం వైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అసలు మతలబు ఏంటని కార్యాలయానికి వచ్చేవారు వారిపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులు పలువురు విద్యార్హతకు సంబంధించిన సర్టిఫికెట్ల కోసం కార్యాలయ చుట్టూ చక్కర్లు కొడుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. వీరి దృష్టి అంత కేవలం అక్రమ ఇసుక రవాణాపై మాత్రమే ఉందని కార్యాలయ విధులపై లేదని పలువురు ఆరోపిస్తున్నారు. తాసిల్దార్ కార్యాలయానికి సమయానికి రాకపోవడంతో కిందిస్థాయి సిబ్బంది సైతం ఆడిందే ఆట పాడిందే పాటగా విధులు నిర్వహించడంతో బీర్కూరు తాసిల్దార్ కార్యాలయం భ్రష్టు పట్టిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి అధికారులు ఉండడంతో బీర్కూరు మండలంలో రెవెన్యూ పరమైన ఎలాంటి పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది. ఉన్నత అధికారుల పర్యవేక్షణ సైతం లేకపోవడం బట్టి చూస్తే అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కార్యాలయంలో ఫైళ్ళు ఎక్కడికక్కడే పేరుకు పోతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత ఉన్నతాధికారులు బీర్కూర్ వైపు ఎందుకు కన్నెత్తి చూడడం లేదని దీని వెనుక ఆంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మూడు రోజులుగా తాసిల్దార్ ఆర్ఐ కార్యాలయానికి రాకుండా ఎవరి వాటా వారికి చెల్లిస్తూ ఉండడంతో యథావిధిగా అక్రమ ఇసుక ట్రాక్టర్లు కొనసాగుతూ ఉండడం గమనార్హం కాగా తాసిల్దార్ లేకున్నా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లేకున్నా ఇసుక ట్రాక్టర్లు ఏ విధంగా కొనసాగుతున్నాయని, కార్యాలయానికి వచ్చేవారు గంటల తరబడి వేచి చూస్తూ ఇక అధికారులు రారని వెలుగు తిరుగుతున్నారని కాగా ఇసుక మాత్రం యథావిధిగా కొనసాగుతూ ఉండడం వెనుక అసలు మతల ఏంటని పలువురు మేధావులు సంబంధిత అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. సామాన్యునికి ఇసుక కావాలంటే సవాలక్ష కాగితాలు, సంతకాలు అడుగుతున్న అధికారులు అక్రమంగా ప్రైవేటు వ్యక్తులకు మాత్రం 100 ట్రిప్పులు పంపిస్తున్నారని, దీని వెనుక అసలు మతలబు ఏంటో అర్థమవుతుందని తెలుస్తుంది. సంబంధిత అధికారులు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల వాసులు కోరుతున్నారు. కనీసం ప్రజావాణిక సైతం అధికారులు డుమ్మా కొట్టడం ఏదో మొక్కుబడిగా వీసీ ఉందని వచ్చి కేవలం ఐదు నిమిషాలు ఇలా వచ్చి అలా వెళ్లడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం బాధ్యులపై కఠిన చర్యలు లేకపోవడంతో ఇష్టా రీతిన విధులు నిర్వహిస్తున్నారని బిర్కూరు మండలంలో గత కొన్ని నెలలుగా జరుగుతున్న తంతుపై బీర్కూరు తాసిల్దార్ కార్యాలయం పై పూర్తి స్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి, తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పై వారు చేపడుతున్న విధులు, డుమ్మాల వెనుక అసలు మతలబు ఏంటో ఉన్నతాధికారులకు నివేదించి కఠిన చర్యలు చేపట్టాలని సామాన్యులకు న్యాయం చేసి కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న వారికి, సమన్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలకు పురావస్తు శాఖతో ఒప్పందం

**ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం**

**విద్యార్థినులకు పురావస్తు**

**పరికరాలపై ప్రత్యక్ష అవగాహన**

**హెచ్ఓడీ డాక్టర్ పి. జయరాజు**

**ఆధ్వర్యంలో ఒప్పందం**



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

విద్యార్థినులు పుస్తకాలకే పరిమితం కాకుండా తెలంగాణ వారసత్వ సంపదను ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఒప్పందాన్ని చేసుకోవడం జరిగింది అని గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం తెలిపారు. గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు తెలంగాణ పురావస్తు శాస్త్ర విభాగంతో హైదరాబాద్‌లో ఎంఒయూ ఒప్పందం చేసుకోవడం జరిగింది. కళాశాల అభ్యున్నతి, విద్యార్థినులకు పురావస్తు పరికరాలు మరియు తెలంగాణ వారసత్వ సంపదపై అవగాహన కల్పించేందుకు ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందాన్ని మహిళా డిగ్రీ కళాశాల చరిత్ర విభాగాధిపతి డాక్టర్ పి. జయరాజు ఆధ్వర్యంలో పురావస్తు శాఖతో చేసుకోవడం జరిగింది. తెలంగాణ పురావస్తు డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడియా, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు, ఓఎస్డీ శ్రీ రాజు సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పురావస్తు డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాడియా మాట్లాడుతూ... మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు మ్యూజియం లోని పురావస్తు వస్తు పరికరాలను ఉచితంగా చూపించనున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం కళాశాల ఎన్ఏఏసీ ప్రమాణాలకు కూడా ఉపయోగపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంపై కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## సిరిసిల్లలో ఆశా వర్కర్ల రాస్తారోకో



వాస్తవం : సిరిసిల్ల

సిఐటియు, సిపిఎం పార్టీ మద్దతు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లోని జిల్లా ప్రధాన వైద్యశాల ముందు ప్రధాన రహదారిపై సోమవారం ఆశా వర్కర్ లు రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ఆశా వర్కర్ లకు ఇచ్చిన హామీ అమలు చేస్తూ నెలకు 18 వేలు వేతనం అందించాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో కార్యక్రమం తో రాకపోకలు స్తంభించగా పోలీసులు ధర్నా కార్యక్రమాన్ని విరిగింపజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కోడం రమణ, తదితర నాయకులు, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

# ఆసుపత్రి పర్యవేక్షకునిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్

వాస్తవం : భూపాలపల్లి




భూపాలపల్లి కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రి యాజమాన్యంపై భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎమ్మారై యంత్రం ఏర్పాటు పనుల్లో ఆలస్యం జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఎమ్మారై యంత్రం ఏర్పాటు పురోగతిపై రెవెన్యూ, ప్రణాళిక, వైద్య మరియు టిజిఎంఐడిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అవసరమైన పరికరాల కొనుగోలుకు అడ్వాన్స్ మంజూరు చేశామని, పనుల్లో జాప్యం జరిగితే సహించమని హెచ్చరించారు. ఎమ్మారై యంత్రం ఏర్పాటు పనులను వేగవంతం చేసి, ఏప్రిల్ 8వ తేదీ నాటికి పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే, పనుల పురోగతిని అర్థిడ క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ హరి కృష్ణ, సీపీఓ జవహర్, ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్ర ప్రసాద్, టిజిఎంఐడిసి ఏఈ రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ



వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీనెలకుంది. శ్రీరామనవమి సీతారాముల కళ్యాణ మహోత్సవం తరువాత వచ్చే సోమవారం ఇతర ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు. ఆలయంలో భారీ సంఖ్యలో భక్తులు తరలిరాగా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామి ప్రీతి పాత్రమైన కోడెల మొక్కులు సమర్పించారు. ఏర్పాట్లపై ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి పర్యవేక్షించారు.

# విలువైన జీవితం కోసం ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి

### ట్రాఫిక్ సిఐ మురళి
### విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం
### కావేరి విశ్వవిద్యాలయంలో
### 300 మంది విద్యార్థుల ప్రతిజ్ఞ

వాస్తవం : వర్గల్




జీవితం ఎంతో విలువైనది... ఒక్క నిర్లక్ష్యం ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుంది. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు భద్రతపై అప్రమత్తంగా ఉండాలి అని ట్రాఫిక్ సిఐ మురళి పేర్కొన్నారు. సోమవారం వర్గల్ మండలం గౌరారం శివారులోని కావేరి విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డితో కలిసి పాల్గొన్న సిఐ మురళి ఈ సందర్భంగా మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియమాలు పాటించడం అత్యంత అవసరమని తెలిపారు. హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ, పాదచారుల భద్రత, బాధ్యతాయుత డ్రైవింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. ట్రాఫిక్ క్రమశిక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని సూచించారు. ఈ సందర్భంగా 300 మందికి పైగా విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు పాటించేందుకు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విశ్వవిద్యాలయ డైరెక్టర్ హర్ష పోల్సాని మాట్లాడుతూ... ఇటువంటి అవగాహన కార్యక్రమాలు యువతను సురక్షిత రోడ్డు వినియోగదారులుగా మార్చి ప్రమాదాల నివారణకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ శ్రీనివాసులు, డీన్స్ డాక్టర్ కొండా శ్రీనివాస్, డాక్టర్ ప్రతాప్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి పరామర్శ



### మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న గోసిక రాజ నరసయ్య ను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. ఆయన ఆరోగ్యం ఎలా ఉందని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సుందిళ్ల రాజు బొడ్డుపల్లి రవీందర్ ఇరగటూరి అరవింద్, రౌతు రమేష్, సాదుల సందీప్ రామగిరి కృష్ణ సుందిళ్ల సతీష్ తాటి శీను తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభాభిషేకం మహోత్సవాలు

### శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం (శివాలయం)

వాస్తవం : చర్ల



చర్ల మండల కేంద్రంలోని ఎప్పుడో పురాతన కాలంలో కాకతీయ రాజుల హయాంలో నిర్మించిన శివాలయం 2002వ సంవత్సరం మే నెల 6వ తారీఖున గ్రామస్తుల సహకారంతో పునరుద్ధరించబడినది.దేవాలయాలకు ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి అనగా ప్రతి పుష్కరానికి ఒకసారి మహా కుంభాభిషేకం నిర్వహించాలి- అనే నియమం ప్రకారం 2014వ సంవత్సరంలో మన శివాలయంలో కుంభాభిషేకం జరిగినది. ఇప్పుడు 2026 మే 6వ తారీకు కి మన శివాలయం పునరుద్ధరించి 24 సంవత్సరాలు పూర్తవుతుంది. ఆ సందర్భంగా మన చర్ల శివాలయంలో మన శివాలయం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరాలు:--1) 5/5/26- మంగళవారం - భక్తులు ముందు రోజే తెచ్చి ఇచ్చిన కళశాలకు పూజలు. రుద్ర హోమం, లక్ష్మీ గణపతి హోమం మరియు మన శివాలయంలో ప్రతిష్టించబడిన చండీశ్వరుడు, దక్షిణామూర్తి, విగ్నేశ్వరుడు, అమ్మవారు, సుబ్రహ్మణ్యస్వామి, నవగ్రహాలు వంటి మూర్తులకు ఆరాధన.2) 6/5/26-- బుధవారం --శివాలయం గోపురం పైకి ఎక్కి కలశాలతో కుంభాభిషేకం నిర్వహించుట. బూరెలు పైకి విసరి, వాటిని ప్రసాదంగా స్వీకరించటం. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం కలదు.సాయంత్రం 6 గంటల నుంచి మన చర్ల శివాలయంలో శాంతి కళ్యాణం నిర్వహించబడును.3) 7/5/23 గురువారం సాయంత్రం 4 గంటల నుంచి పార్వతీ పరమేశ్వరుల గ్రామ సందర్శన ( ఊరేగింపు) కార్యక్రమం నిర్వహించబడును.మన చర్ల మండల దేవాలయాల చరిత్రలో 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని రెండో మహా కుంభాభిషే కం చేసుకుంటున్న మన చర్ల శివాలయంలో జరిగే ఈ మహత్తర కార్యక్రమాలలో భక్తులు, ప్రజలు అందరూ పాల్గొని విజయవంతం చేయగలరని కమిటీ సభ్యులు కోరుతున్నారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ రజని రవి



వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం హౌసింగ్ బోర్డ్ ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ రజని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా నిమ్మరాజుల రజని -రవి మాట్లాడుతూ రాబోయే కాలంలో గ్రామంలో ,కాలనీలో ఉన్నటువంటి పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కారం చేసి గ్రామంలోని ప్రతి వీధిలో సమస్యలు లేకుండా చేసి గ్రామంలోని వాడవాడలా అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలో జరిగినటువంటి మెడికల్ క్యాంపులో పాల్గొని ప్రజలకు సరైన వైద్య సౌకర్యం అందేలా చూడాలని వైద్యాధికారులను కోరడం జరిగిందని కార్పొరేటర్ నిమ్మరాజుల రజని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిమ్మరాజుల రజని, నాయకులు నిమ్మరాజుల రవి, వైద్యాధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహిళలకు 2500 ఆర్థిక సాయం ఏది?

### బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి, జిల్లా అధ్యక్షులు పుల్లూరు ఉమేష్

వాస్తవం : సిద్దిపేట ప్రతినిధి
బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షుడు కొండపలకల సంపత్ ఆధ్వర్యంలో సోమవారం సిద్దిపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి అధికారంలో కి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న దాని ఊసే లేకుండా పోయింది. మహిళలకు ఇస్తా అన్న 2500 రూపాయలు అందించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర



నాయకులు, జిల్లా నాయకులు డిమాండ్ చేశారు అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కి ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చలని లేదంటే బీఎస్పీ పార్టీ దీని పైన పోరాటం చేస్తుం దని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈసీ మెంబర్ రోమాల బాబు, పట్టణ అధ్యక్షుడు గోపాల ప్రసాద్, ప్రసాద్ మౌర్య స్థానిక బిఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ కేంద్రంలో అన్నప్రాసన

### అంగన్ వాడీ కేంద్రం తల్లి, బిడ్డల ఆరోగ్యం మున్సిపల్ కౌన్సిలర్ తూం మధు

వాస్తవం : వేములవాడ
వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని న్యూ కార్బన్ కాలనీలో అంగన్ వాడీ కేంద్రం- 1లో పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని కౌన్సిలర్ తూం మధు సోమవారం అన్నప్రాసనం కార్యక్రమం నిర్వహించారు. చేయడమైనది.ఈ సందర్భంగా కౌన్సిలర్ మధు మాట్లాడుతూ.... అంగన్ వాడీ కేంద్రంతల్లి బిడ్డల ఆరోగ్య సంక్షేమమేనని, పౌష్టికాహారం ప్రభుత్వ పరంగా అందుబాటులో ఉంటుందని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తల్లి, బిడ్డ ఆరోగ్యపరంగా ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్




వాడీ ఉపాధ్యాయులు లిక్కిడి మంజుల, వార్డు ఇంఛార్జి పర్వ రాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ, చిన్నారులు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# హంగులు ఆర్భాటాలే తప్ప సీసీ కెమెరాలు ఏవి?

వాస్తవం : హుస్నాబాద్
రూ.2 కోట్లతో హుస్నాబాద్ బస్ స్టాండ్ కు ఖర్చుపెట్టి పాత రేకులకు పూత పూసినట్లు నూతనంగా నిర్మించినట్లు హంగులు ఆర్భాటాలు చేసారే తప్ప కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్ రెడ్డి, బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరశురాం లు ఆరోపణ చేశారు. బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతూ హుస్నాబాద్ బస్టాండులో సోమవారం కంట్రోలర్ లకావత్ హరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హుస్నాబాద్ బస్టాండ్ లో ప్రయాణికులు తరచూ దొంగతనాలతో అనేక ఇబ్బందులు పడుతుంటే, వారి యొక్క సెల్ ఫోన్లు, పర్సులు, బ్యాగులు దొంగతనాలకు గురి కాబడుతుంటే భద్రత కల్పించాల్సింది పోయి ఆచరణలో శూన్యమని అన్నారు. హుస్నాబాద్ బస్టాండ్ నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు భద్రతపరంగా చర్యలు చేపట్టాల్సింది పోయి అనేకమార్లు దొంగతనాలు జరిగినా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ప్రశ్నించారు? రాష్ట్ర



రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గంలో కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయాణికుల భద్రత , బాధ్యతను తీసుకున్నామని గొప్పలు చెప్పడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇప్పటికైనా తక్షణమే స్పందించి బస్టాండ్ లో దొంగతనాలను అరికట్టడం కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, బస్టాండ్ ప్రాంగణంలో సెక్యూరిటీని పెంచాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాస శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ బొజ్జ హరీష్, కందుకూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం

వాస్తవం : అడ్డగూడూరు
ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా యాదాద్రి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లావైద్యాధికారి డా. మనోహర్, జిల్లా రోగనిరోధక అధికారి డా. రామష్ణ, ఆర్ బి ఎస్ కే డా. జి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. వైద్యులు విద్యార్థులకు రక్త మూత్ర పరీక్షలతో పాటు, పలు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. సిపిఆర్ పై ప్రయోగ శిక్షణ అందించి అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను రక్షించే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పీడియాట్రీషియన్ డా. న



వీన్ సింగ్ , డెంటల్ డా. గాంధీ, డా. స్వప్న ఆప్తల్మలజిస్ట్, డా. సుప్రియ, గైనకాలజిస్ట్ ఫార్మసీ ఆఫీసర్ కళ్యాణి, కళాశాల ప్రిన్సిపాల్ ఝాన్సీ రాణి, అడ్డగూడూర్ పి. ఎచ్.సి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన



వాస్తవం : కోనరావుపేట
కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ షెడ్యూల్ కులాల వసతి గృహంలో సోమవారం ఎస్ ఐ కె ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అరైవ్...అలైవ్ కార్యక్రమాన్ని అవగాహన కల్పించారు.ప్రజలు రోడ్డు భద్రత కోసం తీసుకోవాల్సినటువంటి చర్యల గురించి విద్యార్థులకి వివరించారు. రోడ్డుపైప్రయాణించేటప్పుడు తమ తల్లిదండ్రులకి హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు తెలియపరచాలని, మైనర్ డ్రైవింగ్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ కెప్రశాంత్ రెడ్డి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో ఫిర్యాదు




### సీతారాం ధూళిపాళ

వాస్తవం : రాజేంద్రనగర్
మణికొండ, నెక్నాంపూర్ డివిజన్ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజావాణిలో ఫిర్యాదు చేసామని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలిపారు. సోమవారం ది సిటిజన్స్ కౌన్సిల్- సైబరాబాద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజను కలిశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా స్థానిక సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ... టీం 4 బిల్డర్ వారు తమ స్వంత ప్రయోజనాల కొరకు రహదారిని ధ్వంసం చేసి డ్రైనేజీ లైన్ వేస్తున్నారని తెలిపారు. వారు ధ్వంసం చేస్తున్న రోడ్డును ప్రజా ధనంతో మున్సిపల్ శాఖ అధికారులు పలుమార్లు వేయడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారుల తీరు పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. అంతేకాకుండా ప్రజలు నివసించే ఇండ్ల మధ్యన అక్రమంగా రెడీ మిక్స్ ప్లాంట్ నడుపుతున్నారని ఆరోపించారు. ఇండ్ల మధ్యలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ ప్లాంట్ కు ఏ విధంగా అనుమతి ఇస్తుందని ప్రశ్నించారు. అధికారుల అనాలోచిత నిర్ణయాలతో పంచవటి కాలనీ పందెంవాగు మురుగునీటి కాలువగా మారిందని చెప్పారు. ఈ వాగు పక్కనే రెడీ మిక్స్ ప్లాంట్ వేయడం కొరకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్లాంట్ పనులు మొదలైతే స్థానిక ప్రజలకు, వయోజనులకు, పిల్లలకు అందరికీ తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయని సూచించారు. వైయస్సార్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ గురించి రోడ్డు తవ్వకాలు జరిపి గాలికొదిలేసారని అన్నారు. ఈ అంశాలతో పాటు పాయినీర్ కాలనీలో నర్సరీగా మారిన పార్కు స్థలాన్ని కాపాడాలని కోరుతూ కమిషనర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపేంద్ర నాథ్ రెడ్డి, అందే లక్ష్మణరావు, షేక్ ఆరిఫ్, మహమ్మద్, సుమనలిని, మంజు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2 న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

### పకడ్బందీగా నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలి
### షెడ్యూల్ ప్రకారం కార్యక్రమం నిర్వహించాలి
### రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా ఏప్రిల్ 2 న గ్రామ పంచాయతీ ల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఏప్రిల్ న గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభల నిర్వహణపై జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీల్లో వార్డు సభలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రతి గ్రామ పంచాయతీలో, మున్సిపల్ పరిధిలో వార్డు సభలో ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి గ్రామసభ, వార్డు సభకు వివిధ మండల స్థాయి అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల వివరాలతో కరపత్రం రూపొందించాలని, దానిని కార్యక్రమంలో అందజేయాలని తెలిపారు.ప్రగతి ప్రణాళిక కోసం గ్రామ స్థాయి, వార్డు స్థాయి అభివృద్ధి ప్రాధాన్యతలను గుర్తించాలని, గ్రామం, వార్డులో ఉన్న సమస్యలను గుర్తించాలని, పరిష్కారాలపై చర్చించాలని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ఇప్పటిదాకా చేపట్టిన పనులు, ఎన్ని పెండింగ్ ఫైళ్లు పరిష్కరించారో వివరించాలని కలెక్టర్ పేర్కొన్నారు.సభలకు సర్పంచ్, మున్సిపాలిటీలో చైర్ పర్సన్, ఉప సర్పంచ్, వైస్ చైర్ పర్సన్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పెద్దలు స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత రైతులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులను, వివిధ పథకాల లబ్ధిదారులను ఆహ్వానించాలని ఆదేశించారు.అలాగే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమ వేదికలు ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల్లో పాఠశాల, పంచాయతీ భవన్, బహిరంగ ప్రదేశం,ఇతర అనువైన వేదిక వద్ద ఏప్రిల్ 2 న ఉదయం 10:00 గంటలకు నిర్వహించాలని ఆదేశించారు. మైక్, స్పీకర్లు ప్రదర్శన కోసం స్క్రీన్, ప్రొజెక్టర్ ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.గ్రామ సభ, వార్డు సభలు తెలంగాణ రాష్ట్ర గీతం (జయ జయహే తెలంగాణ) సర్పంచ్ స్వాగతోపన్యాసం, పరిచయం అలాగే సీఎం గారి సందేశం వినిపించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి (200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న రకం వరికి బోనస్, చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు, కొత్త రేషన్ కార్డుల లబ్ధిదారుల వివరాలు, సాధించిన విజయాలపై శాఖల ద్వారా సమాచారం ఇవ్వాలని , లబ్ధిదారుల పేర్లను చదవాలని, లబ్ధిదారుల అభిప్రాయాలు, అనుభవాలు చెప్పాలని తెలిపారు.గ్రామ సమస్యలు, వార్డ్ సమస్యలపై చర్చించాలని, భవిష్యత్లో చేపట్టనున్న పనులపై తీర్మానాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అలాగే రాష్ట్రంలో త్వరలో అమలు చేయనున్న అల్పాహార పథకం (ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు), ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు విస్తరణ, ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు, పంటల వైవిధ్యీకరణ, ప్రకృతి సేంద్రీయ వ్యవసాయంపై వివరించాలని కలెక్టర్ తెలిపారు.అధికారులకు అభినందన జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తున్న హౌసింగ్, ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అభినందించారు. త్వరలో మెగా హౌసింగ్ గృహ ప్రవేశాలు నిర్వహిస్తామని వివరించారు. ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆయా శాఖల అధికారులు షెడ్యూలు ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. అందరి భాగస్వామ్యం, ఆయా శాఖల అధికారుల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ఈవీడియో కాన్ఫరెన్స్లో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ డిఓ గీత, సీపీఓ శ్రీనివాసాచారి, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, సహకార అధికారి రామకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్పుద్దిన్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, మత్స్య శాఖ అధికారి సౌజన్య, జిల్లా వైద్యాధికారి రజిత, తదితరులు పాల్గొన్నారు.



# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల
### నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్

వాస్తవం : పెద్దపల్లి జిల్లా ప్రతినిధి

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన గండు రాజయ్య గ్రామంలో తనకు ఎకరం 5 గంటల వ్యవసాయ భూమి ఉందని,వివిఎస్బి బ్రిక్స్ నుంచి వచ్చే దుమ్ము ధూళి బూడిద వల్ల తన పొలంలో పండే కూరగాయల పంటకు నష్టం వస్తుందని,వివిఎస్బి బ్రిక్స్ పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన ఎర్రం వర లక్ష్మి తనకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని,తనను ఎవరు చూసుకోవడం లేదని వృద్ధుల పోసిన సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన కుమారస్వామి తమకు అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం నీరుకుల గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజేశ్వర రావు గ్రామ శివారు సర్వే నెంబర్ 330 నుంచి 331 లో గల కాలువలో మట్టి తీయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈఈ ఇరిగేషన్ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణం విద్యానగర్ కు చెందిన విటల్ తమకు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ విచారించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# హాస్టల్ వార్డెన్‌ని సస్పెండ్ చేయాలి

### మెనూ అమలుపై ఆరోపణలు
### ఐటిడిఏ డిడికి ఫిర్యాదు చేసిన
### ఆదివాసీ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కమిటీ బృందం

వాస్తవం : చర్ల

భద్రాచలం ఐటీడిఏ డి డి కి సోమవారం సత్యనారాయణ పురం బాయ్స్ హాస్టల్ వార్డెన్ పై ఆదివాసీ విద్యార్థి రాష్ట్ర కమిటీ బృందం వినతి పత్రాన్ని సమర్పించారు. సత్యనారాయణ పురం బాయ్స్ హాస్టల్ లో మెనూ అమలు పై ఆరోపణలు ఎదురుకుంటున్న వార్డెన్ ను తక్షణమే సస్పెండ్ చేయాలనీ హాస్టల్ వార్డెన్ ప్రవర్తన, వారి నిర్లక్ష్యంపై పలు ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా విద్యార్థులపై వేధింపులు, ఆహారంలో నాణ్యత మెనూ వంటి కారణాలతో వార్డెన్లను సస్పెండ్ చేయాలని ఐటిటిఏ . డీడీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పూనెం వరప్రసాద్ మాట్లాడుతూ సత్యనారాయణపురం హాస్టల్ వార్డెన్ సస్పెండ్ చేయాలని హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని భద్రాచలం ఐటిడి ఏపీఓకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధిత వార్డెన్ బాధ్యత వహించాలన్నారు.అంతే కాకుండా గతంలో పలు సంఘటనలు జరిగాయని గుర్తు చేశారు. ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయి విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని మండల వ్యాప్తంగా ఉన్నటువంటి హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ విద్యార్థి సంఘం నాయకుడు పాల్గొన్నారు.



# దేశాయి బీడీ బ్రదర్స్ కంపెనీ తరలింపును నిలిపివేయాలి

## కార్మికుల డిమాండ్

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న దేశాయి బీడీ బ్రదర్స్ కంపెనీని గంభీరావుపేటకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నాయని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కంపెనీ ద్వారా ఎంతోమంది కార్మికులు ఉపాధి పొందుతున్నారని వారు తెలిపారు.గంభీరావుపేటకు దాదాపు 15 కిలోమీటర్ల దూరం ఉండడంతో, సరైన రవాణా సౌకర్యం లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. కార్మికులతో ఎలాంటి చర్చలు జరపకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా కంపెనీని తరలించడం సరైన విధానం కాదని వారు అభిప్రాయపడ్డారు.ఎల్లారెడ్డిపేటలోనే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వ్యాపార అభివృద్ధికి కూడా ఇది అనుకూల ప్రదేశమని కార్మికులు తెలిపారు. లోడింగ్ వంటి పనులు సమయానికి పూర్తి చేయాలంటే స్థానికంగా కార్మికులు అందుబాటులో ఉండటం అవసరమని వారు గుర్తుచేశారు.కాబట్టి,యాజమాన్యం మానవతా దృక్పథంతో ఆలోచించి కంపెనీని యథావిధిగా ఎల్లారెడ్డిపేటలోనే కొనసాగించాలని కార్మికులు కోరుతున్నారు. లేదంటే, గంభీరావుపేటకు తరలించే ముందు కార్మికులకు నోటీసులు ఇచ్చి, వారితో చర్చలు జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.




# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేరికలు



వాస్తవం : జైపూర్

జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో భారీ చేరికలు జరిగాయి. భీమిని మండలం నుంచి తెలంగాణ జాగృతి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మేడి రాజశేఖర్ ఆధ్వర్యంలో పలువురు యువకులు సంస్థలో చేరారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో ఎటకారి అజయ్, రాపల్లి తిరుపతి, ఎటకారి సత్తయ్య, పెసరి వినోద్, బొగ్గుల విక్రమ్, పెసరి అంజన్న, ఎటకారి శ్రీశైలం, కారుపకాల, జైపూర్ మండలం రాకేష్, చిప్పకుర్తి సంపత్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు రవి రాథోడ్ హాజరై మాట్లాడారు. యువత తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, జాగృతి కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగగా, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

## రైతులకు అవగాహన

వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని రేగులగూడెం, గోపాలపూర్ గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేయడంతో పాటు రైతులు, పశుపోషకులకు వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు.దేవరాంపల్లి సర్పంచ్ పాగే ఆమని-సురేష్ పశువులను తరలించడంలో సహకరించి, రైతులకు సమాచారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ప్రతి పశువుకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని రైతులకు సూచించారు.పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్ మాట్లాడుతూ-గాలికుంటు వ్యాధి ఒక అంటువ్యాధి అని, ఇది పికార్నో వైరస్ వల్ల వ్యాపిస్తుందని తెలిపారు.ఈ వ్యాధి వల్ల పాలు దిగుబడి తగ్గడం, పునరుత్పత్తి సామర్థ్యం తగ్గడం వంటి సమస్యలు ఎదురవుతాయని చెప్పారు. ముఖ్యంగా సంకరజాతి పశువుల్లో ఈ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటుందని తెలిపారు.వ్యాధి లక్షణాలుగా పశువులకు అధిక జ్వరం, నోరు, కాళ్ల గిట్టల మధ్య బొబ్బలు రావడం, నోటి నుంచి చొంగ కారడం, పాలు తగ్గిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. కొన్ని సందర్భాల్లో పశువులు మేత, నీరు తీసుకోకుండా నీరసించి మరణించే ప్రమాదం ఉందన్నారు.వ్యాధి నివారణకు పశువుల పాకలను శుభ్రంగా ఉంచడం, నాలుగు నెలల వయస్సు దాటిన దూడలు మరియు పెద్ద పశువులకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి టీకాలు వేయించడం అత్యంత అవసరమని సూచించారు. వ్యాధి సోకిన పశువులను వెంటనే వేరుచేసి, పుండ్లను పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరచి, నోటి పుండ్లకు బోరోగ్లిసరిన్ ఉపయోగించాలని తెలిపారు.ఉచిత టీకాల కార్యక్రమం కింద పశువైద్య బృందాలు గ్రామాల వారీగా పర్యటించి, మూడు నెలల వయస్సు దాటిన ఆవు, గేదె జాతి పశువులకు టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించి, చెవిపోగు ద్వారా గుర్తింపు నమోదు చేయించుకొని, వివరాలను భారత్ పశుధన్ యాప్‌లో నమోదు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. రమేష్, డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానాబేగం, పశుమిత్ర నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం రోజున సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. జిల్లా డీసీసీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ చేతుల మీదుగా ఈ చెక్కులను అందజేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలు మంది లబ్ధిదారులు చెక్కులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్ని బాబు, వంగ గిరిధర్ రెడ్డి, ఎస్ కె సాహెబ్, నంది కిషన్, వంగ శ్రీకాంత్ రెడ్డి, ద్యాగం నారాయణ,గంట వెంకటేష్,గుర్రపు రాములు,పందిర్ల శ్రీనివాస్ గౌడ్,మిరియాల కార్ చందు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యా మా గ్రామాన్ని కాపాడండి

వాస్తవం : జైపూర్

జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణి విద్యుత్ థర్మల్ పవర్ ప్లాంట్ ప్రభావంతో తమ గ్రామం పూర్తిగా నాశనం అవుతుందని గ్రామాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించాలని అధికారులను వేడుకున్నారు.గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని వారి సమస్యలను వెల్లడించారు. థర్మల్ పవర్ ప్లాంట్ వల్ల గ్రామంలో గాలి, నీరు,భూమి తీవ్రంగా కాలుష్యానికి గురవుతున్నాయని తెలిపారు.ప్లాంట్ నుండి వెలువడే పొగ బూడిద (ఫ్లై యాష్) కారణంగా ఊపిరితిత్తుల సమస్యలు,చర్మ వ్యాధులు, కంటి సమస్యలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.అలాగే ప్లాంట్ నుండి వచ్చే వేడి, శబ్ద కాలుష్యం కారణంగా గ్రామంలో నివసించడం కష్టంగా మారిందని తెలిపారు.భూములు పంటలకు పనికిరాకుండా మారుతున్నాయని, పంట దిగుబడులు తగ్గిపోతున్నాయని రైతులు చెప్పారు.తాగునీరు కూడా కలుషితమవుతూ, ఆరోగ్య సమస్యలు మరింత పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇక భవిష్యత్తులో పరిస్థితి మరింత విషమించవచ్చని భావించిన గ్రామస్థులు, తమ ప్రాణాలు మరియు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని గ్రామాన్ని పూర్తిగా వేరే ప్రాంతానికి తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పునరావాసంతో పాటు సరైన పరిహారం,ఇళ్లు,భూములు కల్పించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ,మా పిల్లల భవిష్యత్తు కోసం అయినా ప్రభుత్వం వెంటనే స్పందించాలి.ఆలస్యం చేస్తే పరిస్థితి అదుపులో ఉండదు అని హెచ్చరించారు.




# లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ



వాస్తవం : ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వేంపల్లి, నాగంపేట్, రెంజర్ల తదితర గ్రామాల్లో సోమవారం రోజు ఉదయం అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఆయా గ్రామ సర్పంచుల చేతులమీదుగా పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, జీపీవోలు, రెవిన్యూ సిబ్బంది, వార్డు సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

# నల్ల వజ్రం కీర్తి పురస్కారం అందుకున్న శ్రీనిధి

వాస్తవం : జైపూర్

సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులను గుర్తించి గౌరవించే తారా ఆర్ట్స్ అకాడమీ, హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 ఉగాది వేడుకలలో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీమతి బి. శ్రీనిధి గారికి "నల్ల వజ్రం కీర్తి పురస్కారం" ప్రదానం చేశారు.గోదావరిఖని లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే కర్ణాటక సంగీతం లో సాధన చేస్తున్న శ్రీనిధి గారు పలు వేదికలపై ప్రతిభను చాటుతూ కళాసేవలో ముందంజలో ఉన్నారని తెలిపారు. కోల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన ఇంటర్ కంపెనీ సాంస్కృతిక పోటీలలో వరుసగా రెండు సార్లు స్వర్ణ పతకాలు సాధించడం ఆమె ప్రతిభకు నిదర్శనమని పేర్కొన్నారు.శ్రీనిధి గారి తండ్రి బి. రవీంద్ర కుమార స్వామి (ఫోర్‌మన్ ఎలక్ట్రికల్) వేణు గానంలో విశేష ప్రతిభ కనబరిచి అనేక అవార్డులు అందుకున్నారని, ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ శ్రీనిధి




గారు కూడా అదే స్థాయిలో రాణించడం అభినందనీయమని అన్నారు.రోజువారీ ఉద్యోగ బాధ్యతల మధ్య కూడా కళారంగానికి సమయం కేటాయిస్తూ విజయాలు సాధించడం ప్రశంసనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా ఎస్టిపిపీ ఈడి సిహెచ్. చిరంజీవి, జీఎం ఎం. నరసింహారావు, జీఎం (పీసీఎస్ & ఓఅండ్ఎం) ఎం. మదన్ మోహన్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సిహెచ్. సత్యనారాయణ, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ డి. పంతులా, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు తదితరులు ఆమెకు అభినందనలు తెలిపారు.

# అసెంబ్లీ నియోజకవర్గంగా మోత్కూర్‌ను ప్రకటించాలి

## నియోజకవర్గం సాధనకోసం రాజకీయాలకు అతీతంగా కలసి రావాలి

వాస్తవం : మోత్కూర్

మోత్కూర్, గుండాల,ఆత్మకూర్,(యం)అడ్డగూడూర్ మండలాలతో పాటు సమీపంలోని ఒక మండలాన్ని కలిపి మోత్కూర్ ను అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించాలని, దాని సాధనకోసం పార్టీల కు అతీతంగా అన్ని వర్గాలు కలసిరావాలని సిపిఎం పార్టీ జి ల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. మో త్కూర్ పార్టీ కార్యాలయంలో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ... గతంలో తాలూకా కేంద్రంగా పంచాయతీ సమితిగా, మేజర్ గ్రామ పంచాయితీగా ప్రస్తుతం మున్సిపాల్టిగా కొనసాగుతుందని అన్నారు. గుండాల, అడ్డగూడూర్, ఆత్మకూర్ మండలాలకు కేంద్రంగా ప్రభుత్వ కార్యాలయాలు కలిగి ఉందని, అగ్నిమాపక కేంద్రం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రైవేటు డిగ్రీకాలేజ్, రెసిడెన్సీ పాఠశాలలు, ఎస్సీ, బీ సీ, ఎస్టీ



సంక్షేమ హాస్టలు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, కస్తూరిబా బాలికల పాఠశాలతో పాటు, పలు ప్రభుత్వ డివిజన్ శాఖల తో మూడు మండలాలకు కేంద్రంగా ఉన్న మోత్కూర్ ను నియోజకవర్గంగా ప్రకటించే వరకు రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ముక్త కంఠంతో గొంతెత్తాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఉన్నారు.

# మోత్కూర్‌ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అడిషనల్ కలెక్టర్‌లకు వినతి

వాస్తవం : మోత్కూర్

రాబోయే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో మోత్కూర్‌ను నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన గ్రీవిన్స్ లో కలెక్టర్ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి లకు నియోజకవర్గ సాధన సమితి ప్రతినిధులు స్వయంగా అందజేశారు.మోత్కూర్, అడ్డగూడూర్, ఆత్మకూరు (ఎం) ,గుండాల మండలాల తో పాటు మరో మండలాన్ని కలుపుతూ మోత్కూర్ నియోజకవర్గ ఏర్పాటు చేయాలని విన్నవించారు.పాత రామన్నపేట నియోజకవర్గంలో ని మండలాలు గతంలో చేసిన నియోజకవర్గాల పునర్విభజన లో ఆయా మండలాలు చిన్నాభిన్నం అయ్యాయని, దీంతో నాలుగు మండలాలలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ఇప్పటికే మోత్కూర్ రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలి.ఇక్కడి ప్రజలు కోర్ట్ పనుల కోసం ,పోస్ట్ మార్టం కోసం కనీసం బస్సు సౌకర్యం కూడా లేని రామన్నపేట కి సుమారు 35 కి.మీ వెళ్లాల్సివస్తుంది. ఇటు రెవెన్యూ పనుల నిమిత్తం సుమారు 40 కి.మీ దూరంలో ఉన్న భువనగిరి కి వెళ్లాల్సి వస్తుంది. గుండాల,ఆత్మకూర్ మండలాల ప్రజలు ఆలేరు, భువనగిరి కోర్టు లకు ,పోస్ట్ మార్టం కోసం భువనగిరి ఏరియా ఆసుపత్రికి వెళ్తున్నారు.దీంతో ఇక్కడి ప్రజల సమయం వృధా కావడంతో పాటు,అదనంగా డబ్బులు వెచ్చించాల్సి వస్తుంది. మోత్కూర్ లోనే రెవెన్యూ డివిజన్, కోర్ట్, పోస్ట్ మార్టం,30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తే పరిపాలన సౌకర్యవంతంగా మారుతుందని విన్నవిస్తున్నాము.కావున రాబోయే అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన లో మోత్కూర్‌ని నియోజకవర్గ కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం, అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సాధన సమితి ప్రతినిధులు గుజ్జ సోమనర్సయ్య, ధబ్బేటి సోంబాబు లు ఉన్నారు.



# వైద్య ఆరోగ్య సేవలు వినియోగించుకోండి

వాస్తవం : ముప్కాల్

99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పోచంపాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం రోజు ఉదయం 9గంటల సమయంలో వైద్య ఆరోగ్య నిపుణుల పర్యవేక్షణలో వైద్య సేవలు కొనసాగుతాయని స్థానిక ఆరోగ్య శాఖ సిబ్బంది తెలిపారు. ఇట్టి వైద్య ఆరోగ్య సేవలను ముప్కాల్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని ఆరోగ్య శాఖ సిబ్బంది ఈ సందర్భంగా సూచించారు.

# ఉచిత కూరగాయల విత్తనాలు



## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఏఎంసీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య

వాస్తవం : కాటారం

కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని అంగడి బజార్ కాలనీలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని కాటారం ఏఎంసీ చైర్‌పర్సన్ తిరుమల సమ్మయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ–ప్రస్తుత మార్కెట్లో నకిలీ విత్తనాల వల్ల రైతులకు భారీ నష్టం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఇలాంటి నకిలీ విత్తనాలను అరికట్టేందుకు ప్రభుత్వం నాణ్యమైన విత్తనాలను ఉచితంగా సరఫరా చేస్తోందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడులు సాధించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సుమారు వంద మంది రైతులు ఉచితంగా విత్తనాలను పొందారు.కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, భూపెల్లి రాజు, ఆత్మకూరి కుమార్, గంట రాజబాపు, బోడ్డు రాజశేఖర్, మారపాక రాజేంద్ర ప్రసాద్, రైతులు దుర్గం తిరుపతి, గంట సమ్మయ్య, బొమ్మనా రాజబాపు, సిబ్బంది రాందాస్, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత హెల్త్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి

వాస్తవం : తిరుమలగిరి

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక హెల్త్ మిషన్ 99 రోజుల కార్యక్రమం లో భాగంగా మంగళవారం నాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తిరుమలగిరి లో నిర్వహించే మెగా హెల్త్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోవాలని వైద్య అధికారి మల్లెల వందన తెలిపారు. ఈ హెల్త్ క్యాంప్‌కు సూర్యాపేట గవర్నమెంట్ మెడికల్ కాలేజీ నుంచి ఆప్థమాలజీ, ఆర్థోపెడిక్స్, పిడియాట్రిక్స్, గైనకాలజీ, డెంటల్, జనరల్ మెడిసిన్ కు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు వస్తున్నారని, తగు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంప్ ను తిరుమలగిరి మండలప రిధిలో ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.



## క్షేత్ర పర్యటనలు విద్యార్థుల అభివృద్ధికి దోహదం చేస్తాయి



**వాస్తవం : మంథని మార్చి 30:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంథనిలో నిర్వహిస్తున్న మూడు రోజుల ఎంటర్‌ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు విద్యార్థిని, విద్యార్థులు గోదావరిఖని ప్రాంతంలోని మనో చైతన్య మానసిక వికలాంగుల వృత్తి శిక్షణ ఉపాధి కేంద్రం మరియు సాయి గణేష్ నాన్ ఓవెన్ బ్యాగ్స్ ఎంటర్‌ప్రైజెస్ ను సందర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమ కన్వీనర్ శ్రీ చాట్ల పరిషయ్య మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలు విద్యార్థులలో అవగాహన పెంపొందించి వారి అభివృద్ధికి దోహదం చేస్తాయని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాతవాహన విశ్వవిద్యాలయ రిసోర్స్ పర్సన్ డా. ఎం. మనోజ్ కుమార్ ఎంటర్‌ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ లక్షణాలను విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కోఆర్డినేటర్ మరియు ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ కర్నాటి కృష్ణ, అధ్యాపకులు శేఖర్, మానస, ఫర్జానా, రజిత పాల్గొన్నారు. అంతే కాకుండా కమిషనర్ కళాశాల విద్య గారి ఆదేశాల మేరకు డిగ్రీ అడ్మిషన్ల కోసం ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పూర్తి చేసిన స్థానిక విద్యార్థులకు కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డా. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కళాశాల వసతులు మరియు అందుబాటులో ఉన్న కోర్సుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, దుర్గం కృష్ణ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# నక్సల్స్ విముక్త భారత్

## దేశంలో నక్సలిజం తుడిచిపెట్టుకపోయింది

- 75 ఏండ్లు నక్సల్స్‌ను పెంచి పోషించింది కాంగ్రెస్ పార్టీనే
- అడవి బిడ్డలను అభివృద్ధికి దూరం చేసింది నక్సలైట్లే
- ఆయుధాలు చేత పట్టి పోరాడితే భారీ మూల్యం చెల్లించక తప్పదు
- లోక్‌సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సుదీర్ఘ ప్రకటన



**దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని, మావోయిస్టు హింసాకాండకు నిలయమైన ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ నుంచి నక్సలిజాన్ని తుడిచిపెట్టామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ ప్రభుత్వం విధించిన మార్చి 31వ తేదీ గడువు సమీపిస్తున్న వేళ సోమవారం లోక్‌సభలో అమిత్ షా 90 నిమిషాలపాటు నక్సల్ విముక్త భారత్‌పై ప్రసంగించారు.**

**న్యూఢిల్లీ:** దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉందని, మావోయిస్టు హింసాకాండకు నిలయమైన ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ నుంచి నక్సలిజాన్ని తుడిచిపెట్టామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం ప్రకటించారు. దేశం నుంచి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ ప్రభుత్వం విధించిన మార్చి 31వ తేదీ గడువు సమీపిస్తున్న వేళ సోమవారం లోక్‌సభలో అమిత్ షా 90 నిమిషాలపాటు నక్సల్ విముక్త భారత్‌పై ప్రసంగించారు. బస్తర్ ఇప్పుడు అభివృద్ధి బాటలో పయనిస్తున్నదని, ఈ ఘనత భద్రతా దళాలు, రాష్ట్ర పోలీసులు, స్థానిక గిరిజన సమాజానికే దక్కుతుందని ఆయన తెలిపారు. 'దేశంలో నక్సలిజం దాదాపు తుడిచిపెట్టుకుపోయింది. ఈ ప్రక్రియ మొత్తం అధికారికంగా పూర్తయిన తర్వాత దేశానికి తెలియజేస్తాం. అయితే మన దేశం నక్సల్స్ రహితంగా మారిందని చెప్పగలను' అని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను తిరస్కరించి ఆయుధాలు పట్టుకునే వారిని ఉపేక్షించబోమని, అటువంటి వారు మూల్యం చెల్లించాల్సిందేనని ఆయన చెప్పారు. ఏండ్ల తరబడి గిరిజన ప్రజలను చీకట్లో ఉంచారని, తమ సిద్ధాంతాన్ని వ్యాప్తి చేసేందుకు లెఫ్టిస్టులు వారిని తప్పుదోవ పట్టించారని ఆయన విమర్శించారు. స్వాతంత్ర్యం తర్వాత 60, 75 ఏండ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ గిరిజనుల అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. ఆరు దశాబ్దాల పాటు గిరిజనులకు ఇండ్లు, స్కూళ్లు లేదా మొబైల్ టవర్లను కాంగ్రెస్ అందుబాటులోకి తీసుకురాలేదు. కాని ఇప్పుడు మీరేం చేశారని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. 1970వ దశకం నుంచి వీటిని ఎందుకు సాధించలేకపోయారని నక్సలిజాన్ని సమర్థించే వారిని నేను ప్రశ్నిస్తున్నాను అని అమిత్ షా నిలదీశారు. బస్తర్ నుంచి నక్సలిజాన్ని దాదాపు పూర్తిగా నిర్మూలించామని, ప్రతి గ్రామంలో పాఠశాల లను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలో రేషన్ షాపులు ఏర్పాటు చేశామని, ప్రతి తహసీల్ పంచాయత్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత గిరిజన తండాలకు అభివృద్ధి ఎందుకు చేరలేదని నక్సల్ సాను భూతిపరులను అమిత్ షా ప్రశ్నించారు. మావోయిస్టు భావజాలంతో ప్రభావితులైన మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పాలనలో నక్సల్బరీలో ప్రారంభమైన ఉద్యమం 12 రాష్ట్రాలకు వ్యాపించి, 17 శాతం భూభాగాన్ని ఆక్రమించి 10 శాతానికి పైగా జనాభాను ప్రభావితం చేసిందని ఆయన ఆరోపించారు. నక్సలైట్లను భగత్ సింగ్ లేదా బిర్సా ముండాతో పోల్చడాన్ని అమిత్ షా తప్పు పట్టారు. ఇదేం బరితెగింపు అని ఆయన ప్రశ్నించారు. భగత్ సింగ్, బిర్సా ముండా బ్రిటిష్ పాలకులపై పోరాడారని, కాని నక్సలైట్లు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఆయుధాలు చేపట్టి అమాయక ప్రజలను హతమార్చారని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన పిలుపునకు స్పందించి 4,800 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2 వేల మందికిపైగా నక్సల్స్‌ను జైళ్లకు పంపామని అమిత్ షా చెప్పారు. తమ సిద్ధాంతాన్ని అనుసరించేలా గిరిజనులను నక్సల్స్ మార్చివేశారని, గిరిజనులు విద్యావంతులైతే తమతో ఉండరన్న భయంతో వారిని స్కూళ్లకు, బ్యాంకులకు, ఆరోగ్య కేంద్రాలకు దూరం చేశారని ఆయన ఆరోపించారు. నక్సల్ విముక్త భారత్ కోసం ప్రాణాలు కోల్పోయిన వేలాది జవాన్లకు ఆయన శ్రద్ధాంజలి ఘటించారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ అభ్యర్థిగా సుప్రీం కోర్టు మాజీ జడ్జి జస్టిస్ సుదర్శన్ రెడ్డిని నిలబెట్టిన విపక్షాలపై హోం మంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. 2011 నాటి సల్వా జుడుం కేసు తీర్పును ఆయన ఖండించారు. నాటి కేసులో జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు ఇస్తూ నక్సలైట్లపై ప్రభుత్వాల పోరాటాన్ని చట్టవిరుద్ధమని ప్రకటించింది. దీని పర్యవసానాలేంటి? సల్వా జుడుం ఉద్యమంతో సంబంధం ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని నక్సల్స్ చంపివేశారు. అదే జస్టిస్ సుదర్శన్ రెడ్డి ఆ తర్వాత ఉప రాష్ట్రపతి ఎన్నికలో విపక్షాల అభ్యర్థిగా ఎంపికయ్యారు అని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఈ దేశంలో శాంతి భద్రతలను పాటించేవారు సుదర్శన్ రెడ్డిని తమ అభ్యర్థిగా ఎన్నడూ ఎంచుకోరు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మంథనికి రానున్న మాజీ మావోయిస్టు మల్లా రాజిరెడ్డి?

**రాజిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన అల్లం నారాయణ, గోగుల రాజిరెడ్డి**



**వాస్తవం, మంథని:**

మంథని ప్రాంతానికి చెందిన మాజీ మావోయిస్టు (పోలిట్ బ్యూరో సభ్యుడు) మల్లా రాజిరెడ్డిని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణతో కలిసి సోమవారం సాయంత్రం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. మంథని మండల పరిధిలోని ఎక్లాస్పూర్ గ్రామపంచాయతీ శాస్త్రులపల్లి మల్లా రాజిరెడ్డిది కాగా, అల్లం నారాయణ గాజులపల్లికి చెందినవారు. గోగుల రాజిరెడ్డి ధర్మారం (గద్దలపల్లి) గ్రామానికి చెందినవారు. వీరిలో అల్లం నారాయణ గతంలో ఉద్యమ సహచరుడు కాగా, గోగుల రాజిరెడ్డి మల్లా రాజిరెడ్డికి స్వయానా బావమరిది.

**మంథని ప్రాంతంలో పర్యటించాలని ఉంది?**


తాను పుట్టి పెరిగిన మంథని ప్రాంతంలో పర్యటించి తన బంధుమిత్రులను కలుసుకుని మాట్లాడాలని ఉందనే అభిప్రాయాన్ని మల్లా రాజిరెడ్డి వెలిబుచ్చినట్లు ఆయన బావమరిది గోగుల రాజిరెడ్డి తెలిపారు.

## జర్నలిస్ట్ సంక్షేమ సంఘం

## మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీగా మారేపల్లి వేణుగోపాల్ రెడ్డి

**వాస్తవం, మంచిర్యాల :**

మంచిర్యాల జిల్లాలోని కిడ్స్ ప్లే స్కూల్ ఆవరణంలో నిర్వహించిన జె ఎస్ ఎస్ జిల్లాస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహణ, జిల్లా కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన జర్నలిస్టు మిత్రులు పాల్గొని మోకనపల్లి బద్రిని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా జనరల్ సెక్రెటరీగా సీనియర్ జర్నలిస్ట్ మారేపల్లి వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా డి. వెంకటేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సిరిపురం మధు, జిల్లా ఉపాధ్యక్షులుగా రాజయ్య, శనిగారపు వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా స్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కుషనపల్లి సతీష్, మాదాసు శ్రీకాంత్ యాదవ్, బత్తుల సతీష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోకన పల్లి బద్రి మాట్లాడుతూ నా మీద నమ్మకాన్ని ఉంచి జిల్లా అధ్యక్ష పదవి బహూకరించిన జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. మంచిర్యాల జిల్లాలో పని చేస్తున్న జేఎస్ఎస్ జర్నలిస్టు సంక్షేమ సంఘం సభ్యులు అదేవిధంగా ఇతర సంఘాల జర్నలిస్టు సభ్యులకు ఏ సమస్య వచ్చినా ముందుంటానని జర్నలిస్టుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాసాని రమేష్, సిరిపురం మధు, దుర్గం వెంక టేష్ ,కుశలపెల్లి సతీష్, డాక్టర్ స్వామి, ఠాగూర్ సుశీల్ ,శేఖర్ ,ఆంజనేయులు,శ్రీ కాంత్ యాదవ్, బీజోన్ రవి, శనిగారపు వెంకటేష్, జైపూర్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## బిల్డప్ బాబాయ్..సూర్యా భాయ్

**ఒంటిపై బంగారం అంతా నకిలీదే : తేల్చిన ఐటీ**



**హైదరాబాద్, మార్చి 30:** ఒంటి నిండా బంగారంతో నిత్యం ఇంటర్వ్యూ ఇస్తూ పాపులర్ అయిన సూర్యాభాయ్ బండారాన్ని ఐటీ అధికారులు బయటపెట్టారు. అతడి ఒంటి మీద ఉంది అసలు బంగారం కాదని నకిలీది అని ఐటీ అధికారులు తేల్చారు. గోల్డ్ మ్యాన్ కొండా విజయ్ వ్యవహారం తర్వాత ఇలాంటి గోల్డ్ మెన్‌లపై ఐటీ అధికారులు దృష్టి సారించారు. ఇందులో భాగంగా మరో 'గోల్డ్ మ్యాన్' సూర్యాభాయ్‌కు ఐటీ నోటీసులు జారీ చేసింది. దీంతో సూర్య.. ఐటీ ఎదుట విచారణ హాజరయ్యారు. ఇక్కడే పెద్ద ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. సూర్యాభాయ్ ఒంటిమీద ఉన్న బంగారం అంతా నకిలీ అని ఐటీ అధికారులు తేల్చారు. బిల్డప్ కోసం ఒంటి నిండా గోల్డ్ ధరించి సోషల్ మీడియాలో పాపులర్ అయ్యాడు సూర్యాభాయ్. తాను ఎప్పుడూ ఒంటి నిండా కోటి రూపాయల విలువ చేసే ఆభరణాలు ధరిస్తానని యూట్యూబ్‌లో ఇంటర్వ్యూ ఇచ్చాడు సూర్య. అయితే ఐటీ విచారణలో అవి సిల్వర్, కాపర్‌లకు గోల్డ్ కోటింగ్ చేసిన నకిలీ బంగారం అని అధికారులు గుర్తించారు. అతని హై ఎండ్ కార్ల గురించి కూడా ఐటీ అధికారులు ఆరా తీశారు. ఆ కార్లు ల్యాండ్ సెటిల్‌మెంట్ల ద్వారా వచ్చినవని విచారణలో తేలింది. అంతేకాకుండా సూర్యాభాయ్ నెలకు రూ. 20 వేలు చెల్లించి అద్దె ఇంట్లో నివసిస్తున్నట్టు ఐటీ గుర్తించింది. ఈ విషయాలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో సూర్యాభాయ్ ఆస్తులు, ఆదాయ వనరులపై ఐటీ మరింత లోతైన విచా రణ చేపట్టినట్లు తెలుస్తోంది.

## కేజీ బంగారాన్ని సీజ్ చేసిన ఐటీ అధికారులు

**విజయ్ కుమార్**

ఢిల్లీ వెళ్లినప్పుడు ఒంటిపై ఉన్న బంగారాన్ని చూసి ఐటీ అధికారులు సందేహంతో తనను విచారించారని తెలంగాణ గోల్డ్ మ్యాన్ కొండా విజయ్ కుమార్ వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లో కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ఈ విచారణలో గోల్డ్ ఒరిజనలా? కాదా? అని తనిఖీ చేశారని చెప్పారు. అలాగే హవాలా లింకులు ఏమైనా ఉన్నాయా? అని ప్రశ్నించారని తెలిపారు. తాను ధరించిన బంగారానికి సంబంధించిన డాక్యుమెంట్స్ అడిగారని.. అప్పటికప్పుడు ఇంటి నుంచి పంపిన డాక్యుమెంట్స్‌ను ఐటీ అధికారులకు చూపించానని పేర్కొన్నారు. అయితే కేజీ బంగారానికి సంబంధించిన ఆధారాలు చూపకపోవడంతో.. దానిని సీజ్ చేశారని వివరించారు.తనను ఐటీ అధికారులు అదుపులోకి తీసుకున్న సమయంలో తన ఒంటిపై 3 కేజీల బంగారం ఉందన్నారు. హైదరాబాద్‌లో ఐటీ అధికారులు తన వద్ద నుంచి పాన్ కార్డుతోపాటు ఇతర వివరాలను తీసుకున్నారని తెలిపారు.

## శాసన మండలి సభ్యత్వానికి నితీశ్ కుమార్ రాజీనామా

- సీఎం పదవికి కూడా త్వరలో రాజీనామా
- ఏప్రిల్ 9న రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం



**పాట్నా:** బీహార్ సీఎం నితీశ్ కుమార్ తన శాసన మండలి సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఇటీవల రాజ్యసభకు ఆయన ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని వదులుకున్నారు. సీఎం పదవికి కూడా త్వరలో రాజీనామా చేయనున్నారు. మార్చి 16న బీహార్ స్థానాలకు జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో నితీశ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అయితే రెండు సభల్లో సభ్యత్వం కలిగి ఉన్నప్పుడు, ఏదో ఒక సభ్యత్వానికి రాజీనామా చేయడానికి 14 రోజుల గడువును రాజ్యాంగం నిర్దేశించింది. కాగా, మార్చి 30తో ఈ గడువు ముగియనున్నది. ఈ నేపథ్యంలో రాజ్యసభకు ఎన్నికైన నితీశ్ కుమార్ తన శాసన మండలి సభ్యత్వానికి సోమవారం రాజీనామా చేశారు. సీఎం పదవికి కూడా త్వరలో రాజీనామా చేయనున్నారు. ఏప్రిల్ 9న నితీశ్ కుమార్ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది.

వాస్తవం



# ప్రశ్నించే గొంతులపై

# సర్కార్ కత్తి?

ప్రశ్నించే గొంతులపై కేంద్ర సర్కార్ కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని రాహుల్ చేస్తున్న విమర్శలు ఒకవైపు ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలోనే ప్రశ్నించే గొంతులను అణగదొక్కే చర్యలకు పూనుకోవడం గమనార్హం.



- హేట్ స్పీచ్ బిల్లుతో ప్రజాస్వామ్యానికి ముప్పే
- కలాలు,గళాలకు సంకెళ్లు తప్పవా?
- మీడియా స్వేచ్ఛను హరించే ఎత్తుగడనా?
- మితిమీరుతున్న రేవంత్ సర్కార్ వైపరీత్యం
- ఇంట్లో ఎలుకలున్నాయని ఇంటినే తగలబెట్టే చర్య
- స్పష్టత లేని హేట్ స్పీచ్ బిల్లు..సర్వత్రా నిరసన
- ఖాకీలకు అపరిమిత అధికారాలతో అనర్థాలే

**సోషల్ మీడియా వినియోగం వచ్చాక సమాజంలో విద్వేషపూరిత ప్రసంగాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు అధికం అవుతున్నాయి.స్త్రీలు, కులం, మత ప్రాతిపదికన విద్వేషాలు రెచ్చగొట్టేలా, అవమానించే రీతిలో కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఇకపై ఇలాంటి విద్వేషపూరిత ప్రసంగాలు, వ్యాఖ్యలకు చెక్ పెట్టడం కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ద్వేషపూరిత ప్రసంగాలకు అడ్డుకట్ట వేయడం కోసం హేట్ స్పీచ్ బిల్లును ప్రవేశపెట్టింది.**



కె.ఆర్ ఉన్నమాట

**పరిమితిని మించి చట్టాలు చేయడం ఆర్టికల్ 19(1)(ఏ) ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుంది. ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షలను ప్రతిపాదించడం ద్వారా ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించాలని ప్రభుత్వం చూస్తోస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి.'జర్నలిస్టులు, విద్యార్థులు, సామాన్యులు తమ అభిప్రాయాలను పంచుకోవాలంటేనే భయపడేలా ఈ శిక్షలు ఉన్నాయి. ఇప్పటికే దేశంలో హేట్ స్పీచ్‌పై తగినన్ని చట్టాలు ఉండగా, అదనంగా ఈ చట్టం తీసుకురావడంలో ఆంతర్యం ఏంటి? ఈ బిల్లు ద్వారా ముందస్తు నివారణ చర్యల పేరుతో.. పోలీసులకు మితిమీరిన అధికారాలు ఇవ్వడానికి అవకాశం లభిస్తోంది. అయితే ఇది పౌర హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుందని.. అధికార పార్టీ సూచన మేరకు పోలీసులు ప్రభుత్వంపై విమర్శలు చేసే వారిపై చర్యలు తీసుకుంటారని.. ఇది వాక్ స్వాతంత్ర్యాన్ని కాలరాయడమే అవుతుందని ప్రతిపక్షాలు అభిప్రాయపడుతున్నాయి.**

సోషల్ మీడియా వినియోగం వచ్చాక సమాజంలో విద్వేషపూరిత ప్రసంగాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు అధికం అవుతున్నాయి.స్త్రీలు, కులం, మత ప్రాతిపదికన విద్వేషాలు రెచ్చగొట్టేలా, అవమానించే రీతిలో కామెంట్స్ చేస్తున్నారు. అయితే ఇకపై ఇలాంటి విద్వేషపూరిత ప్రసంగాలు, వ్యాఖ్యలకు చెక్ పెట్టడం కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ద్వేషపూరిత ప్రసంగాలకు అడ్డుకట్ట వేయడం కోసం హేట్ స్పీచ్ బిల్లును ప్రవేశపెట్టింది.ఇకపై విద్వేషపూరిత ప్రసంగాలు, పోస్టులు, రచనలు చేసే వారికి భారీ మొత్తంలో జరిమానా, జైలు శిక్ష విధిస్తారు. అలాగే ఈ నేరాలను నాన్-బెయిలబుల్ నేరాలుగా పరిగణించడం ఈ బిల్లు ముఖ్య లక్ష్యం. తరచుగా ఇలాగే విద్వేషపూరిత చర్యలకు పాల్పడే వారికి పదేళ్ల జైలు శిక్ష, రూ. లక్ష వరకు జరిమానా విధించేందుకు అవకాశం ఉంది. అయితే దీనిపై విపక్షాలు తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ బిల్లును స్పీకర్.. సెలెక్ట్ కమిటీకి సిఫార్సు చేశారు.గత సోమవారం రాష్ట్ర మంత్రిమండలి ఆమోదించిన ఈ బిల్లును ఆదివారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున తెలంగాణ ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు "తెలంగాణ ద్వేషపూరిత ప్రసంగాలు మరియు ద్వేషపూరిత నేరాల (నివారణ) బిల్లు 2026ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అయితే, ఈ బిల్లుపై బీజేపీ, ఏఐఎంఐఎం, సీపీఐ పార్టీలు పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో.. అసెంబ్లీ ఏకగ్రీవ నిర్ణయం మేరకు సోమవారం (మార్చి 30) దీనిని సెలెక్ట్ కమిటీకి పంపారు.తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు హేట్ స్పీచ్ బిల్లు కాక రేపుతోంది. సోషల్ మీడియాలో కాని మెయిన్ స్ట్రీమ్ మీడియాలో కానీ ఏ వేదిక ద్వారా ఎవరి గౌరవాన్ని,వ్యక్తిగత ప్రతిష్ఠను,ద్వేషపూరిత విషం కక్కడం వంటి చర్యలను ఎవరూ ఉపేక్షించరు. అయితే ఇలాంటి చర్యలను కట్టడి చేయడం వెనక ప్రశ్నించే గొంతులను, నిజాలు రాసే కలాలను తొక్కివేస్తామనే ఉద్దేశ్యం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.వాస్తవానికి సోషల్ మీడియాను ఉపయోగించుకునే కేంద్రంలో మోడీ సర్కార్ అధికారంలోకి రాగలిగింది.నేటి రేవంత్ సర్కార్ కూడా సోషల్ మీడియా వేదికలను చక్కగా ఉపయోగించుకుని అధికారంలోకి రాగలిగింది.ఈ క్రమంలో బీఆర్ఎస్ సర్కార్‌తోపాటు స్వంత పార్టీ నేతలపైనే విజయవాడ కేంద్రంగా రేవంత్ సోషల్ మీడియా టీం నాడు ఎంత దూకుడుగా వ్యవహరించిందో తెల్సిందే.నాటి కేసీఆర్ సర్కార్ మీద వివిధ మీడియాలు సామాజిక మాధ్యమాల ద్వారా ఎలాంటి విమర్శలు చేశారో చూశాం. చివరికి కేసీఆర్ కుటుంబ సభ్యుల మీద బాడీ షేమింగ్ చేసిన విషయం కూడా తెల్సిందే.ఇదంతా గతం..ఇప్పుడు ఇదే ఫార్ములాను బీఆర్ఎస్ కూడా ఉపయోగించి రేవంత్ సర్కార్‌ని ముప్పుతిప్పలు పెడుతోంది. పైగా చాలామంది జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తున్నారు.ఈ క్రమంలో మత విద్వేషాల కన్నా ప్రభుత్వాన్ని చికాకు పెట్టే అంశాలే ఈ బిల్లు రావడం వెనక ఉద్దేశ్యం అనే అనుమానాలున్నాయి.ఇప్పటికే ప్రభుత్వ వైఫల్యాలను కార్పోరేట్ మీడియాలు, అగ్రశ్రేణి మీడియూలు ప్రాధాన్యం ఇవ్వకుండా రేవంత్ సర్కార్‌కి దాసోహమన్నాయి.ఇక మిగిలింది చిన్న మీడియాలు,ఇండిపెండెంట్ జర్నలిస్టులు,సోషల్ మీడియా వేదికలు. వీటిని కట్టడి చేయడం రేవంత్ వల్ల కావడం లేదు.ఈ వేదికల ద్వారా అవకాశం చిక్కితే రేవంత్ సర్కార్ వైఫల్యాలను చీల్చిచెండాడుతుండటం సీఎం రేవంత్ రెడ్డికి తీవ్ర ఇబ్బందిగా మారింది.పైగా ఇప్పుడున్న కార్పోరేట్ మీడియాలు కూడా ఈ చిన్న మీడియాలు,సోషల్ మీడియాల ప్రభావం మూలంగా వాటి అస్తిత్వం కోల్పోతున్నాయి.ప్రజలు నిజాలను దాచేస్తున్న అగ్రశ్రేణి మీడియాలుగా చెలామణి అవుతున్న లాబీయింగ్ మీడియాలు, కార్పోరేట్ భజన మీడియాల కన్నా నిజాలు చెప్పే చిన్న మీడియాలు,సోషల్ మీడియాలనే ఆదరిస్తున్నారు.ఈ క్రమంలో వచ్చే ఎన్నికలపై చిన్న మీడియాలు, ఇండిపెండెంట్ జర్నలిస్టులు, సోషల్ మీడియా కార్యకర్తల ప్రభావం అగ్రభాగంగా ఉండనున్నది. గెలుపోటములను నిర్ణయించే శక్తివంతమైన వేదికలుగా ఈ మీడియాలు,వేదికలు తయారయ్యాయి.ఇదంతా గమనించే సీఎం రేవంత్ సర్కార్ ఈ వేదికల కట్టడికి ఈ బిల్లు తీసుకొచ్చినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివిధ తాయిలాలతో కార్పోరేట్ మీడియాలను కట్టడి చేయవచ్చు..కానీ చిన్న మీడియాలు,ఇండిపెండెంట్ జర్నలిస్టుల కలాలకు,గళాలకు ముకుతాడు వేయడం అయ్యేపనికాదు. అందుకే హేట్ స్పీచ్ బిల్లు పేరిట అణగదొక్కే ఎత్తుగడ రేవంత్ సర్కార్ వేయడం పూర్తిగా అప్రజాస్వామికం. ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇంటినే తగలబెట్టే వ్యవహారంలా ఈ బిల్లు ఉంది.సమాజంలో జరుగుతున్న విపరీత చర్యలను కట్టడి చేయడానికి అనేక మార్గాలు ఉండొచ్చు.ఏ మార్గం ఉన్నా అది ప్రజాస్వామ్యాన్నే కూలదోసే చర్యగా ఉంటే పూర్తిగా అభ్యంతరం చెప్పాల్సిందే.ఇప్పుడు ఉన్న ఎన్నో చట్టాల లొసుగులను ఆధారంగా చేసుకుని పోలీసులు సామాన్యులను వేధిస్తున్న ఉదంతాలు ప్రతీ రోజూ చూస్తూనే ఉన్నాం.ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలు వివిధ రూపాల్లో ఉంటాయి.అలాంటి గొంతుకలను మూగబోయేలా చేస్తామనడం నియంతృత్వ విధానమే.పాలకులకు అన్ని వర్గాలు వంతపాడాలని రేవంత్ రెడ్డి కోరుకుంటున్నట్లుగా ఉంది. గతంలో తాము ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఎన్ని రెచ్చగొట్టే ప్రసంగాలు చేయలేదు. హద్దులు మీరి విమర్శలు చేయలేదు. మరి ఇప్పుడు కొత్తగా హేట్ స్పీచ్ బిల్లు ఎందుకో అర్థంకాని విషయం కాదు. వచ్చే ఎన్నికలనాటికి సామాజిక మాధ్యమాల ద్వారా ఫలితాలను తమ అదుపు తప్పకుండా ఉంచుకునే రాజకీయం కావచ్చు.ఒక అనర్థం ఉన్నదనప్పుడు ఓ చట్టం తీసుకొస్తే ఆ చట్టం ప్రజాస్వామ్యాన్ని మరింతగా పరిఢవిల్లేలా చేయాలే తప్ప పూర్తిగా తూట్లుపొడిచేలా ఉండటం తగదు.హేట్ స్పీచ్ పేరుతో పోలీసులకు అపరిమిత అధికారాలు అప్పజెప్పితే పరిస్థితులు ఎంత దారుణంగా ఉంటాయో ఊహించడం కష్టం.ఒకరకంగా చెప్పాలంటే అన్ని మీడియాలు,వేదికల మీద పోలీసులకు కర్ర పెత్తనం అప్పజెప్పడం వంటిదే ఇది.ఇప్పటికే అనేక దారుణాలు చూస్తున్నాం.అక్రిడేషన్లు లేకపోతే కనీసం వాహనాల మీద ప్రెస్ అనే స్టిక్కర్లు అంటించరాదని వార్నింగ్‌లు ఇస్తున్నారు.ప్రశ్నిస్తున్నారనే కారణంతో అక్రమ కేసులు బనాయించి జైళ్లకు పంపిస్తున్నారు.చిన్న మీడియాలు,పెద్ద మీడియాలంటూ వివక్షతను ప్రవేశపెట్టి మొత్తం పాత్రికేయ వ్యవస్థనే తమ గుప్పిట్లోకి పాలకులు తీసుకున్నారు. యూనియన్ల ముసుగులో ప్రశ్నించే గొంతులను అణగదొక్కే ఎత్తులు.. జిత్తులు వేస్తున్నారు.ఇప్పుడు తాజాగా హేట్ స్పీచ్ బిల్లు మీడియా స్వేచ్ఛ మీద జరిగే దాడిగానే చూడాల్సి ఉంటుంది. ఈ బిల్లు కార్యరూపం దాల్చి చట్టంగా మారితే మీడియా స్వేచ్ఛ అనేది కనుమరుగే అవుతుంది.ఏది మంచో ఏది చెడో అనే స్వీయ నియంత్రణ మీడియాకు ఉంది.ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియాను ఎలాగైనా తమ బోనులోకి తీసుకురావాలనే కుయుక్తులను పాలకులు వేస్తున్నారు.సమాజంలో అన్ని రంగాలు,అన్ని ఇజాలు బతకాలంటే జర్నలిజం బతకాలి.దాని స్వేచ్ఛను కట్టడి చేయాలని చూడటం నిజంగా ప్రజాస్వామ్య మూల స్తంభంలో ఒకదాన్ని విరగొట్టడమే అవుతుంది. అలాంటి దుశ్చర్యలకు ఎవరు పాల్పడినా తిప్పికొట్టాల్సిందే .ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకొస్తున్న హేట్ స్పీచ్ బిల్లు మూలంగా మీడియా స్వేచ్ఛకు ప్రమాదం ఏర్పడితే దాని ప్రభావం మొత్తం సమాజం మీదనే పడుతుంది.అందుకే ఇలాంటి చర్యలను వెంటనే ప్రభుత్వం వెనక్కి తీసుకుని ఆ బిల్లును పక్కన వేయడం మంచి పరిణామం అవుతుంది. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలి.అన్ని జర్నలిస్టు సంఘాలు,మీడియాల జర్నలిస్టులు ఐక్యంగా ఉండి మీడియా స్వేచ్ఛలోకి రాజ్యం బలవంతంగా చొరబడే కుయుక్త రాజకీయాలను ప్రతిఘటించాలి. ఈ బిల్లు ద్వారా ముందస్తు నివారణ చర్యల పేరుతో.. పోలీసులకు మితిమీరిన అధికారాలు ఇవ్వడానికి అవకాశం లభిస్తోందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. అయితే ఇది పౌర హక్కుల ఉల్లంఘనకు దారితీస్తుందని.. అధికార పార్టీ సూచన మేరకు పోలీసులు ప్రభుత్వంపై విమర్శలు చేసే వారిపై చర్యలు తీసుకుంటారని.. ఇది వాక్ స్వాతంత్ర్యాన్ని కాలరాయడమే అవుతుందని ప్రతిపక్షాలు అభిప్రాయపడుతున్నాయి. ఈ బిల్లులో ఏది విమర్శ? ఏది ద్వేషం? అనే దానిపై చట్టంలో మరింత స్పష్టత కావాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.ఈ బిల్లుపై సోషల్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. ప్రభుత్వం.. శాంతి భద్రతల పేరు చెప్పి.. సోషల్ మీడియాపై నియంత్రణ చేసేలా బిల్లు తీసుకొస్తుందంటున్నారు. ఈ బిల్లులోని శిక్షలకు ముందస్తు బెయిల్ ఉండదని.. ఇది పక్కా పథకం ప్రకారం రాజకీయ ప్రత్యర్థులు, ప్రభుత్వ వ్యతిరేక విమర్శలు చేసేవారిని కఠినంగా నియంత్రించేందుకు తీసుకువస్తున్నారని అభిప్రాయపడుతున్నారు. ఈ బిల్లులో అతి కీలకమైన అంశం.. ఏదైనా వాట్సాప్ గ్రూపులో అడ్మిన్ వేసే పోస్టుకు.. సదరు గ్రూపులో ఉన్న సభ్యులందరి మీద చర్యలు తీసుకునేందుకు ఈ బిల్లు అవకాశం ఉందని.. దీనిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదంటున్నారు. బిల్లులో ఉపయోగించిన 'వ్యతిరేక భావాలు ప్రేరేపించడం', 'సామాజిక సమగ్రతను దెబ్బతీయడం' వంటి పదాలకు స్పష్టమైన న్యాయ పరిమి తులు లేవు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే ప్రతిపక్ష నేతలు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలను లక్ష్యంగా చేసుకునేందుకే ఈ పదజాలాన్ని పొందుపరిచారనే అనుమానాలున్నాయి. ప్రభుత్వ నిర్ణయాలను విమర్శిస్తే వాటిని 'ఫేక్ న్యూస్'గా ముద్రవేసి జైలుకు పంపే ప్రమాదం పొంచి ఉంది.'శ్రేయా సింఘల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పులో కేవలం ప్రత్యక్ష హింసకు ప్రేరేపించే మాటలపైనే నియంత్రణ ఉండాలని, విమర్శ లేదా వ్యంగ్యం శిక్షార్హం కాదని కోర్టు స్పష్టం చేసింది. ఈ పరిమితిని మించి చట్టాలు చేయడం ఆర్టికల్ 19(1)(a) ప్రకారం రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుంది. ఏడు నుంచి పది సంవత్సరాల వరకు జైలు శిక్షలను ప్రతిపాదించడం ద్వారా ప్రజల్లో భయోత్పాతాన్ని సృష్టించాలని ప్రభుత్వం చూస్తోస్తున్నట్లుగా ఆరోపణలు వస్తున్నాయి.'జర్నలిస్టులు, విద్యార్థులు, సామాన్యులు తమ అభిప్రాయాలను పంచుకోవాలంటేనే భయపడేలా ఈ శిక్షలు ఉన్నాయి. ఇప్పటికే దేశంలో హేట్ స్పీచ్‌పై తగినన్ని చట్టాలు ఉం డగా, అదనంగా ఈ చట్టం తీసుకు రావడంలో ఆంతర్యం ఏంటనే ప్రశ్న ప్రతిపక్షాలు వేస్తున్నాయి. మరి ఇలాంటి వివాదాస్పద బిల్లు విషయంలో ప్రభు త్వం ముందుకు వెళుతుందా? వెనక్కి తగ్గుతుందా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.అయితే ఒక్కటి మాత్రం నిజం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయాలకు విరుద్ధంగా రాష్ట్రంలో పాలన సాగుతోందనే చర్చ ఇప్పుడు ఈ బిల్లు ద్వారా వస్తోంది.పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ చేసిన కొన్ని ప్రసంగాలపైన బీజేపీ సర్కార్ ఎలాంటి చర్యలకు పూనుకుందో తెల్సిందే.ప్రశ్నించే గొంతులపై కేంద్ర సర్కార్ కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని రాహుల్ చేస్తున్న విమర్శలు ఒకవైపు ఉండగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలోనే ప్రశ్నించే గొంతులను అణగదొక్కే చర్యలకు పూనుకోవడం గమనార్హం. ఇప్పుడు ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఏవిధంగా స్పందిస్తుందో చూడాలి.

.................................

మానసాని కృష్ణా రెడ్డి
9618616110